Volume IV - Issue VIII
August 2021

# విద్యార్థి వెలుగు



## నిజమైన భద్రత ఎక్కడ దొరుకుతుంది?

# భద్రత

సంపాదకీయం



చిన్న వయసులోనే ప్రపంచ విజేతగా ప్రసిద్ధి చెందిన అలెగ్జాండర్, గ్రీసు నుండి భారతదేశం వరకు తన సామ్రాజాన్ని విస్తరింపజేసి అనేక గ్రీసు కాలనీలను ఏర్పరిచాడు. ఎన్నో రాజ్యాలను స్వాధీనం చేసుకొని బాబిలోన్‌కు తిరిగి వెళ్ళే దారిలో అనారోగ్యానికి గురయ్యాడు. అతడు మరణశయ్యపై ఉన్నప్పుడు, అతడు నిర్మించిన విస్తారమైన సామ్రాజ్యం గురించి, అతడు స్వాధీనం చేసుకున్న ప్రతి కొల్లసొమ్మును, తన సైనికశక్తి గురించి ఆలోచించాడు. చాలా విజయవంతమైన జీవితం జీవించినప్పటికీ, మరణాన్ని మాత్రం జయించలేకపోతున్నాని నిరాశచెందుతాడు. ఆ సమయంలో తనకు నమ్మకమైన సైన్యాధికారులను పిలిచి మూడు కోరికలు కోరాడు. ఒకటి, ఏ వైద్యుడు కూడా ఎవరినీ పూర్తిగా నయం చేయలేడని, మరణం నుండి రక్షించలేడని తెలియజేయడానికి, వైద్యులే తన శవపేటికను తీసుకెళ్ళాలి. రెండవది, శశ్మానవాటికకు వెళ్ళే దారిలో బంగారం, వెండి, ఇతర విలువైన రాళ్ళను పోయాలి. తన జీవితమంతా సంపద పోగుచేస్తూ గడిపినప్పటికీ, ఈ ప్రపంచాన్ని విడిచిపెట్టినప్పుడు ఒక్కటి కూడా తనతో రాదు కనుక, శవపేటిక నుండి చేతులు బయట పెట్టాలి. ఈ ప్రపంచంలోకి ఖాళీ చేతులతో వచ్చి, ఖాళీ చేతులతో వెళ్తున్నందుకు.

నిజమే, తాను గమనించిన సత్యాన్ని ఈ ప్రపంచానికి అందచేసినప్పటికీ, తన విజయవంతమైన జీవితం తనకు నిరాశను, కృంగుదలను దరిచేరకుండా ఆపలేకపోయింది. తాను సంపాదించినవి తనతో రాలేదు. అందుకనే, బైబిల్ ఈ విధంగా సెలవిస్తుంది. "ఒకడు సర్వలోకమును సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొనుట వానికేమి ప్రయోజనము?" (మార్కు 8:36). నిజానికి, సంపాదించడం, పేరు గణించడం తప్పేమి కాదు గాని, అదే జీవిత పరమావధిగా ఉండకూడదు. ఈ లోక సంపదను పొందడానికి ఎంత ప్రయత్నించినా, అవేవి మనిషికి క్లిష్ట సమయంలో అక్కరకు రావు, ప్రాణాన్ని నిలపలేవు. కాబట్టే, నిజమైన శాంతి, భద్రతను ఈ లోకంలోనూ, ఈ లోకమును విడిచిన తరువాత కూడా ఇవ్వగలవారెవ్వరు అని ఆలోచించినప్పుడు, సమస్తాన్ని కలుగజేసి, దయచేసిన దేవుడు, మరణాన్ని జయించి తిరిగి లేచిన యేసు క్రీస్తే అని గ్రహించగలం. " ...నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రదుకును" అని యేసు క్రీస్తు తెలిపాడు (యోహాను 11:25). జీవితానికి భద్రతను ఇంత కంటే ఎవ్వరూ ఇవ్వలేరు.

విచారించదగిన విషయమేమంటే క్రీస్తులో దొరికే భద్రతను రుచిచూసినవారు కూడా ఇహలోక సంపద, పేరు, ప్రఖ్యాతల కోసం కష్టపడుతూ నిరీక్షణలేని వారివలే కృంగిపోతూ, భయం గుప్పిట్లో జీవిస్తున్నారు. క్రీస్తు ఇచ్చే భద్రత కేవలం ఇహపరమైనదే కాదు, మరణం తరువాత కూడా అని మరచిపోకూడదు. జీవప్రదాత, సార్వభౌమాధికారి, మృత్యుంజయుడైన యేసుప్రభువే శాశ్వత భద్రతను ఇచ్చారనేది అనేక భక్తుల జీవిత సాక్ష్యం కూడా.

కాబట్టి ఎవరైతే ఆయనను విశ్వసించారో, వారు ఖచ్చితంగా గొప్ప భద్రతను దయచేసే యేసు క్రీస్తును ఇతరులకు పరిచయం చేయాలి. నిరీక్షణ కలిగిన వారిగా జీవిస్తూ, యేసుక్రీస్తును బట్టి ధైర్యం తెచ్చుకొని ఆయన ఇచ్చే నిత్య రక్షణ, నిరీక్షణ, భద్రతను తోటి ప్రజానీకానికి తెలియజేద్దాం. దేవుడిచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకొందాం.

– కె. జాన్ భూషణం, మేనేజింగ్ ఎడిటర్

AUGUST 2021
VIDYARTHI VELUGU
A publication of the UESI-TS Publication Trust

## విషయ సూచిక

| | |
|---|---|
| నిత్య రక్షణ | 4 |
| The Blood that Cleanses the Guilty Heart | 6 |
| Security in an Insecure World | 9 |
| Instilling a Sense of Security in Children | 12 |
| భయంలో భద్రత | 20 |
| సైలస్ ఫాక్స్ | 22 |
| ఆసిఫాబాద్ | 25 |
| The Beauty of the Brotherhood | 26 |
| వాట్ ఏ ఫ్రెండ్ వి హేవ్ ఇన్ జీసస్ | 29 |

## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Managing Editor:
Mr.K.John Bhushanam, Hyderabad.
Litt. Dept. Secretary: Mr.Nani Babu, Hyderabad.
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.

## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount to Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount to Ph. 9491595765

**Note:** This account is only for VV & Literature purchases

Themes for
Sep'21 : Leadership in Times of Crisis
Oct'21 : Prayer

Note: Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com

## పాఠకుల స్పందన....

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన....** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు





విశ్వాసం ద్వారానే నిత్యజీవం, నిత్యరక్షణ, నిత్య విమోచనములు పొందుతాం (యోహాను 3:15; యెషయా 45:17; హెబ్రీ 5:9, 9:11). నిజమైన విశ్వాసమునకు పరీక్షలు, ఇతరుల పట్ల ప్రేమ (1 యోహాను 4:7) మరియు సత్క్రియలు (మత్తయి 7:16 -21), దేవుని పట్ల విధేయత, ఆత్మ వరాల ఆధారంగా విశ్వాసుల ఎదుగుదల వివిధ దశలలో ఉంటుంది, కాని ప్రతి విశ్వాసి, ఆత్మ దేవుడు తనలో కార్యం చేయు కొలది ఫలించాలి. మరణం తర్వాత క్రైస్తవుని నిత్య జీవం ప్రారంభంకాదు, అది మారుమనస్సుతోనే ప్రారంభమౌతుంది (1 యోహాను 5:13).

# నిత్య రక్షణ

## మన భద్రత దీనిలోనే...

- డా.జి.డేవిడ్ సుధాకర్

మానవ జాతి 'రక్షణ' అనేది ప్రభువైన యేసు క్రీస్తు అత్యున్నత లక్ష్యం. బైబిలు అంతా రక్షణ గురించి బోధిస్తుంది. 'రక్షణ' అనేది తండ్రి ప్రణాళిక, యేసు క్రీస్తు ప్రాణ త్యాగం మరియు పరిశుద్ధాత్మ ప్రేరణ (యోహాను 3:16).

విశ్వాసం ద్వారా దేవుని కృప వలన మనం రక్షించబడ్డాం. అది దేవుని యొక్క బహుమానం (ఎఫెసీ 2:8).

- మన యోగ్యత, మంచి క్రియలు కాదు (మనం యోగ్యులం కాదు).

- మనం దానిని ఉచితంగా అందుకున్నాం (మనం విలువ చెల్లించలేం) (కీర్తన 49:9).

- ఇది అంతర్గత పని (దేవుడు మాత్రమే చూస్తాడు) (రోమా 10:9,10).

- దేవుడు బహుమానం ఇచ్చినప్పుడు ఆయన దానిని ఎన్నడూ వెనక్కి తీసుకోడు, దేవుడు పిలుపు ఇచ్చినప్పుడు ఆయన తన మనస్సును ఎన్నడూ మార్చుకోడు (రోమా 11:29).

విశ్వాసి మారుమనస్సు పొందినప్పుడే పరలోక పౌరుడుగా నమోదు చేయబడతాడు (ఫిలిప్పీ 3:20, ప్రకటన 21:27, 17:8; లూకా 10:20).

రక్షణను కనిపించని విషయంగా భావించినట్లయితే, మనం దానిని కాపాడుకోడానికి కష్టపడాలి, మనం దానిని కోల్పోతామేమోనని భయం ఉంటుంది. రక్షకుడు మరియు రక్షణను కొనసాగించే దేవుడి ద్వారా కల్గిన రక్షణను మన క్రియల ద్వారా కాపాడుకొనుటకు ప్రయత్నించడం హాస్యాస్పదంగా ఉంటుంది.

**రక్షణ యొక్క భద్రత, నిత్యత్వం**

"దేవుడు మనకు వ్యతిరేకంగా తిరుగుతాడని, మనం ఎప్పుడైనా మరో పాపం చేస్తే మన రక్షణను తీసివేస్తాడని నమ్మేలా చేయడం సాతానుని పురాతన ఉపాయాల్లో ఒకటి. కానీ అది నిజం కాదు!"

**విశ్వాసి రక్షణ రెట్టింపు భద్రతను తెలియచేయు మూడు అంశాలు**

**1) తండ్రి, కుమారుల రెట్టింపు భద్రత (యోహాను 10: 28,29)**

ఎవడును వాటిని నా చేతిలోనుండి అపహ రింపడు,

> **“ విశ్వాసం ద్వార రక్షణ పొందిన వారు మరల పాపం చేసినచో న్యాయపరంగా రక్షణ పోవడం జరగాలి, కాని మనం దేవుని నిత్య కృప వలన నిత్య రక్షణను కలిగియున్నాం**

నా తండ్రి చేతిలోనుండి యెవడును వాటిని అపహరింపలేడు.

**2) దైవిక వాగ్దానాల యొక్క రెట్టింపు ధృవీకరణ (2 కొరింథీ 1.20)**

క్రొత్త నిబంధనలోని ప్రతి వాగ్దానాన్ని 'అవును' అని మరియు పాత నిబంధనలోని ప్రతి వాగ్దానాన్ని 'ఆమేన్' అని సూచించినట్లుగా పరిగణించవచ్చు.

**3) దేవుని వాగ్దానం మరియు ప్రమాణం (హెబ్రీ. 6: 18)**

రక్షణ అనేది దేవుని వాగ్దానం, ప్రమాణం. ఈ రెండు మన రక్షణ నిశ్చయతకు అనుమానం లేని బలమైన దుర్గాలు.

మన రక్షకుడైన యేసు ప్రభువు నిరంతరం జీవించే ప్రధాన యాజకుడు (సంఖ్యా 35:25-32; హెబ్రీ 7:25). పాత నిభంధన వలే కాక ఆశ్రయ పురంలో శరణాగతులమైన మనం నిరీక్షణ చేపట్టుటకు బలమైన ధైర్యం కల్గియున్నాం (హెబ్రీ 6:18). ఈ లోకంలో ఏ విషయాలు కూడా మనలను కదలించలేని విధంగా క్రీస్తు ప్రభువు పరలోకమందు లంగరు వలే ఉండుటను బట్టి మన నిరీక్షణ నిశ్చలం, స్థిరమునై యున్నది (హెబ్రీ 6:19). మనకంటే ముందుగా మనుష్య కుమారుడైన మన ప్రభువు అతి పరిశుద్ధమైన పరలోకంలో ప్రవేశించుటను బట్టి మనం కూడా ఆయనను అనుసరిస్తామనే శుభప్రదమైన నిరీక్షణ కల్గియున్నాం (హెబ్రీ 6:20).

### మనము పాపము చేసిన యెడల రక్షణను కోల్పోతామా?

మనం పాప శరీరంతో పాప పురుషుడు పరిపాలించే లోకంలో ఉన్నాం కనుక పాపం చేసే అవకాశమున్నది (1 యోహాను 1:8-10). పాపం చేసిన యెడల దేవునితో సంబంధం కోల్పోం కాని దేవునితో సహవాసం కోల్పోతాం, దేవున్ని దుఃఖపరుస్తాం, దేవుని రక్షణ క్రియను కొనసాగించలేం (కీర్తన. 51), దేవుని శిక్ష క్రింద ఉంటాం (హెబ్రీ12:5-11), క్రీస్తు న్యాయపీఠం ఎదుట మన నిత్యత్వపు బహుమానాలను కోల్పోతాం (1 కొరింథీ 3:15).

లేఖనములలో కొన్ని భాగాలు విశ్వాస భ్రష్టత గురించి హెచ్చరించేవిగా ఉన్నాయి (ఉదా: హెబ్రీ. 6:4-6, 10:26-29). ప్రభువైన యేసు క్రీస్తు మన పాపముల నిమిత్తమై సదాకాలం నిలుచు ఒక్క బలినే అర్పించి ఆ పనిని ముగించాడు (హెబ్రీ 7:28, 10:12). ఈ పాపపరిహారార్థ బలి అన్ని కాలములకు సరిపోతుంది. ఈ బలి పరిహరించలేని పాపం ఏదియునూ లేదు. కనుక విశ్వాసం ద్వార రక్షణ పొందిన వారు మరల పాపం చేసినచో న్యాయపరంగా రక్షణ పోవడం జరగాలి, కాని మనం దేవుని నిత్య కృప వలన నిత్య రక్షణను కలిగియున్నాం (హెబ్రీ 6:9). లేఖనమందలి ఈ హెచ్చరికలు విశ్వాసపు ముసుకులో ఉండి నిజానికి విశ్వాసమును అభ్యసించని వారి నిమిత్తం వ్రాయబడినవి (1 యోహాను 2:19; మత్తయి 7:22,23).

### మనం ఏవైనా పాపములను ఒప్పుకొనకుండ చనిపోయిన యెడల మన రక్షణను కోల్పోతామా?

మనం మన రక్షణను కోల్పోం. ఎందుకనగా ...

సర్వ శక్తిమంతుడైన దేవుని చేతిలో ఉన్న మనలను ఎవరైనా అపహరించగలరా?

త్యాగపూరితమైన యేసు క్రీస్తు ప్రేమ నుండి ఎవరైనా ఎడబాపగలరా?

నిత్య రక్షణకు సంచకరువుగా ఉన్న పరిశుద్ధాత్మ దేవుడు తన స్వభావానికి వ్యతిరేకంగా ఏమైనను చేయగలడా?

మనం చనిపోయేటప్పటికి పాపరహితంగా సంపూర్ణ పరిశుద్ధత కలిగి ఉండగలమా? ఇది అసంభవం, అసాధ్యం. ప్రభువైన యేసు క్రీస్తు ప్రత్యక్షమైనపుడు మాత్రమే మనం పాపరహితంగా సంపూర్ణ పరిశుద్ధత కలిగి ఉండగలం. మన పాపములను ఒప్పుకొనుటమనేది దేవునితో మన సహవాస పునరుద్ధరణకు సంబంధించినదే కాని నిత్య జీవమునకు షరతు కాదు (1 యోహాను 1:9). నిత్య జీవమునకు ఉన్న ఒకే ఒక షరతు క్రీస్తు నందు విశ్వాసముంచుట. (యోహాను 3:15-16, 36; 5:24, 6:40, 47; 11:25-26; అపొ 16:31; 1 తిమోతి 1:16; 1 యోహాను 5:13). పాత నిబంధనలోని భక్తులు కూడా విశ్వాసం ద్వారానే దేవుని వాగ్దానాలను పొందుకున్నారు. సౌలు మహారాజు కూడా సత్యం నుండి తొలగి పోయినప్పటికీ సమూయేలు ప్రవక్తతో పాటు పరదైసులో ప్రవేశించాడు (1 సమూ 28:19).

'నిత్య రక్షణ' అనేది విశ్వాసం ద్వార కృప చేతనే పొందుకోగలం. ఇది తండ్రియైన దేవుని వాగ్దానం (యోహాను 3:16). ఇందు కొరకై కుమారుడైన దేవుడు బలియైనాడు, విజ్ఞాపన చేయుచున్నాడు (హెబ్రీ7:25). దీనిని పొందుటకై పరిశుద్ధాత్మ దేవుడు సహాయ సహకారములు అందచేయుచున్నాడు (ఫిలిప్పీ1:6). ●

**Bibliography:**
1.Eternal Security - John Bennett
2. All the Doctrines of the Bible – Herbert Lockyer
3. Introducing Christian Doctrines – Millard J. Erickson

డా.జి.దేవిడ్ సుధాకర్, రిటైర్డ్ కెమిస్ట్రీ లెక్చరర్, చీరాల

The rebellious nature of mankind against the Holy God resulted in separation from God. God calls and man hides from God, lost freedom, engulfed with fear (**Gen 3:10**). Sin entered the world through one man, and death through sin, and in this way, death came to all men, because all sinned. Although people like to think of themselves as basically good, the testimony of God's Word is precisely the opposite. Scripture states clearly that the entire human race is evil. As it is written, "There is none righteous, not even one; there is none who understands, there is none who seeks for God; all have turned aside, together they have become useless; there is none who does good, there is not even one".

# THE BLOOD THAT CLEANSES THE Guilty HEART

**- Suresh Arja**

We are naturally, painfully aware of our guilt since the basics of God's moral law have been written on our hearts by God Himself (**Rom 2:15**). A sense of shame goes with being a fallen creature. It's what made Adam and Eve try to mask their nakedness with leaves. They don't want to face it. They try to eliminate that sense of guilt by adopting a more convenient kind of morality, or by silencing their crying conscience, or by hiding from God. People try to silence the guilt by artificial means such as blaming others (Adam blames Eve), self-justification, creating self-made gods, good works, being atheistic, hiding from God, alcohol, drugs, and even suicide. **Rom 2:15** says the human conscience bears witness to the law. So, whether the thoughts of our minds accuse or excuse us, the conscience bears witness to our guilt. No matter how hard we try

> **“Jesus Christ has become reality of the Old Testament atonement by taking human flesh and shedding His blood once for all.**

to suppress, shut down the voice of conscience, our heart becomes heavy with guilt having nobody to lighten the weight. Guilty heart is the result of guile (Sinful) nature we all possess. Sin->Law broken->Guilty heart->Separation from God (Death)->Loneliness->Insecurity.

**Christian** in **Pilgrims' Progress** asked **Good-will** if he was able to help him take off the burden remaining on his back, since it seemed impossible to remove without assistance. **Good-will** advised that he should be content to bear this load until he came to the Place of Deliverance further ahead; then the burden would fall from off his back by itself. There is **no deliverance from the guilt** and **burden of sin** except **by the blood and death of Christ**.

[7]**No one can redeem** the life of another or give to God a ransom for them—

[8] the ransom for a life is costly, no payment is ever enough—**Psalm 49**

And "by the works of the Law **no flesh will be justified** in His sight" (**Rom 3:20**)

We are in terrible state with **No one can redeem (outside of us)** and **no flesh will be justified (we can't save ourselves).**

## The Blood that cleanses

Glory to God for He presented Christ as a sacrifice of atonement, through the shedding of His blood, **Rom 3:25**.

God says that the blood of Jesus Christ cleanses us from all sin; and when a man comes to Christ and says, "Christ, come into my life and take away my sin," and when a man is willing to repent of his sin, by some divine miracle right out of heaven God sprinkles him with the blood of Jesus Christ and he is clean. It's a divine miracle that takes place within the life of a man. The blood that was spilled on Calvary those many years ago atoned for sin that day, and keeps on throughout history atoning for sin to every man who was willing to kneel at the foot of His cross, at the foot of Christ's cross, admit his sin, and allow the blood of Christ to cleanse him.

In him we have redemption through his blood, the forgiveness of sins, in accordance with the riches of God's grace. **Eph 1:7**.

We are redeemed by the precious blood of Christ, a lamb without blemish or defect **1 Pet 1:18**. Jesus Christ has become reality of the Old Testament atonement by taking human flesh and shedding His blood once for all because its impossible for the blood of bulls and goats to take away sins. Without the shedding of blood there is no forgiveness.

Blood of Christ achieves for us:

- Destroyed power of Death (Heb 1:9)
- Obtained eternal redemption (Heb 9:12)
- Cleanses our consciences from acts that lead to death (Heb 9:14)
- Enabled us to serve living God (Heb 9:14)
- Set us free from the sins (Heb 9:15)
- Eternal inheritance (Heb 9:15)
- Brought salvation to mankind (Heb 9:28)
- Taken away sins of many people (Heb 9:28)
- Brought Sanctification (Heb 9:28)
- Access to the most holy place (Heb 9:25)

The burdened **Christian** in **Pilgrims' Progress** walks through the walls of salvation and reaches a place called deliverance with heavy weight on his back. He ascends up a small hill and at the top stands a Cross while below it is a stone tomb. As **Christian** comes up to the Cross, his burden falls from off his back; then it continues to tumble down the hill until it falls into the mouth of the stone tomb and is seen no more.

At this, **Christian** feels glad and overjoyed, and in his excitement, he exclaims, "He has given me rest by means of his sorrow, and life by means of his death." Then he stood still for a while to look with wonder and amazement; for it was so surprising to him that the **sight of the Cross should accomplish the release of his burden**. Therefore, **he looks again and again, until the inward springs of water flow down his cheeks**. Now as he stands looking and weeping, behold three Shining angels approach and salute him with the benediction, "Let peace be upon you". The **Blood of Jesus Christ takes away the guilt of the heart and restores peace, security**. Glory to God. •

**Bibliography:**


1. Pilgrim's progress
2. The Universal Guilty Verdict - John MacArthur, Wednesday, July 29, 2020



**Suresh Arja, Graduate, AU Zone**


♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

## వార్తలు

- ఒలింపిక్స్‌ల్లో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు తనదైన స్థాయిలో సత్తా చాటింది. మూడో స్థానం కోసం జరిగిన పోరులో అద్భుత ఆటను ప్రదర్శించి కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది.
- ప్రధాని నరేంద్ర మోదీ 01-8-2021 ఈ-రూపీ (E-RUPI) ని ప్రారంభించారు. ఈ వ్యవస్థను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆరోగ్య మంత్రిత్వ శాఖ, నేషనల్ హెల్త్ అథారిటీ సహకారంతో అభివృద్ధి చేశారు.
- ఖతర్‌కు చెందిన ఇసా ముతజ్ బార్షిమ్, ఇటలీ అథ్లెట్ గ్లాన్‌మార్కో టంబెరి హైజంప్ విజేతలుగా నిలిచారు. వీళ్లిద్దరు 2.37 మీటర్ల ఎత్తుకు ఎగిరారు. మాక్సిమ్ నెడసెకవు (బెలారస్) 2.37 మీటర్లు జంప్ చేసినప్పటికీ అతని 8 ప్రయత్నాల్లో ఒక ఫౌల్ ఉంది. దీంతో అతనికి కాంస్యం లభించింది.

### ఏఎస్ఆర్బీ, న్యూఢిల్లీలో పోస్టులు

న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వ వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖకు చెందిన అగ్రికల్చరల్ సైంటిస్ట్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ (ఏఎస్ఆర్బీ).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**మొత్తం పోస్టుల సంఖ్య: 65**

**పోస్టుల వివరాలు:** అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు(ఏఓ) -44, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్లు -21.

**అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు(ఏఓ):**

**అర్హత:** కనీసం 55శాతం మార్కులకు తగ్గకుండా గ్రాడ్యుయేషన్/తత్సమాన ఉత్తీర్ణులవ్వాలి. కంప్యూటర్ నాలెడ్జ్ ఉండాలి.

**వయసు:** 23.08.2021 నాటికి 21ఏళ్ల నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి.

**ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్లు:**

**అర్హత:** కనీసం 55శాతం మార్కులకు తగ్గకుండా గ్రాడ్యుయేషన్/తత్సమాన ఉత్తీర్ణులవ్వాలి. కంప్యూటర్ నాలెడ్జ్ ఉండాలి.

**వయసు:** 23.08.2021 నాటికి 21ఏళ్ల నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి.

**ఎంపిక విధానం:** టైర్1(ప్రిలిమనరీ పరీక్ష), టైర్ 2(డిస్క్రిప్టివ్ పరీక్ష), టైర్3 (ఇంటర్వ్యూ) ఆధారంగా ఎంపిక చేస్తారు.

**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

**ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** 23.08.2021

**టైర్ 1 (ప్రిలిమనరీ పరీక్ష):** 10.10.2021

**పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** http://www.asrb.org.in




Understanding

# Security in an Insecure World

**- Yella Swamy Kathy**

Everyone is in desperate need of security during these pandemic times. Some have found it, whilst others are still searching. Everyone wants a solid rock to stand on and a solid rock that lasts. When most of the countries are hit with the roughest of seas like COVID -19, mankind seeks for a solution which provides total security. All too often, they lean on things that seem secure, but have unstable foundations. People often want to pretend they have a solid rock by trying to have everything under control. If everything is under their control, then people feel secure.

In this insecure world, many try hard to appear as if everything is under control and that things will become better as time goes. Deep down in their hearts, everyone has a question "Will everything *really* be okay?" Searching for security, people end up completely depending on things that appear reliable, like a fellow-being or success or a person's name and fame. When we commit our lives to our jobs or our families and these are ripped from under our feet, what do we have left to stand on? We label insecure things as secure; we label fallible things infallible. **While these things are important, they make terrible gods.**

Many people think security means having money, name and fame. Security is perceived as a state associated with inactivity; security is seen as the basis of harmonious interpersonal relationship. Security is considered a kind of "ideal world" and is understood as powerful. In this type of situation COVID -19 overpowered everything, Money, Name and Fame could not save the lives of the people and these could not guarantee security to humans, which many people think bring stability – building a house, life Insurance fixed deposits, savings etc.,. But God gave us the ability to provide security to our dear ones to some extent only. God is the ultimate giver of security in times of difficulty and He

> **Faced with storms, literal or metaphorical, do we recognise the authority and presence of Jesus? Do we recognize that God is with us?**

will also provide the eternal security as we come to Him with our emptiness. God is confirming His security through His word "Behold, I will bring to it health and healing, and I will heal them and reveal to them abundance of prosperity and security" (Jer 33:6) and "And you will feel secure, because there is hope; you will look around and take your rest in security" (Job 11:18).

If we are completely dependent on another human being, we will find that they may fail us time and again. **They will never satisfy this need because they were never designed to.** We will end up choking them because we ask them to give that which they can never give: security. I have been in relationships where I made the other person God and it killed the relationship. "Don't make someone your everything" is a classic statement.

God gives security even when we go through pain and suffering ... It does not mean that He will protect us from all harm and danger ... But His presence will be with us in troubled times. We experience his love in a deeper way.

### Fear and Panic

Corona Virus is spreading rapidly across the globe, causing fear and panic – a natural reaction to uncontrollable crisis. This was certainly the experience of the disciples on the Sea of Galilee, struck by a violent storm (literally a great shaking) (Matt. 8:24). They cried to Jesus more out of fear than assurance of faith (Matt. 8:25). The disciples' behaviour was controlled by their fear, because they focused on the crisis at the expense of recognising God's power and presence with them. Yet the grace of Jesus Christ is such that He not only answers their desperate prayer, but reveals to them his power and presence in the process. Faced with storms, literal or metaphorical, do we recognise the authority and presence of Jesus? Do we recognize that God is with us? **"A great calm matching the great shaking of the storm".** They and we are challenged to have faith in the midst of crisis like COVID – 19, not only once they have passed. During times of insecurity, God is giving security through Isaiah 43:5 "Do not be afraid for I am with you".

### Paul found a security

Ministry to the Gentiles is His calling. Hence he plans later for a brief stopover on the way to Spain (Roma 15:24). The gospel message is what he has been explaining, with its challenging outworking for the Roman believers. Paul pleads, join me in this work – **"pray for me"** (Romans 15: 30 -32). **He knows there will be trouble ahead: The unbelievers in Judea, the safe delivery of the gifts, not to mention famine, riots, trials,**

**imprisonment and shipwreck. Yet, in spite of uncertain times, Paul is confident and joyful security, signing off with a prayer of peace for them all** (Romans 15:33)

As the Book of Acts closes, Paul was in Rome under house arrest by order of Caesar. However, he saw his imprisonment as an opportunity, not a hindrance. By being inwardly free, he could be outwardly free in spite of wearing chains. **He saw his difficult circumstances as a unique way to witness for Christ.** As Paul prayerfully thought through his current circumstances, he saw the Roman soldier's armour as a way of understanding how people can live in the power of God's might. Instead of envying what he did not have–political freedom and the Roman soldier's armour–he claimed the greater power offered by God.

His prayer request was for prayer support to preach the gospel inside the prison than for deliverance from the prison to preach the gospel outside (Eph 6:19-20). Making ourselves or someone else as our God. **God can cover you in any situation like He did to Shadrach, Meshach and Abednego in the blazing furnace**

## True Secure

The truth is that only one satisfies: Jesus Christ alone answers our world's desperate need for security. He gives security not just here and now, but for eternity. Do you have that kind of security? **We were designed to trust in an all-loving, all-knowing, all-powerful, all-present God. We were designed to find our satisfaction and security in him. *"We were designed to know him and have him as our rock."*** In seeking to find security, we often end up making ourselves God, and disregard the fact that Jesus laid his life down so that we could have complete, real and eternal security.

It's important to recognize God as your source and your number one means of protection. See Him as your guardian or covering. I like the way Psalm 121 states this "The Lord is your Guardian, The Lord is your Shade at your right hand. The sun will not harm you by day, nor the moon by night. The Lord will protect you from every evil, He will guard your soul. The Lord will guard your departure and your arrival, from this time and forever" (Vs. 5-8).

David understood God's ability to protect him. In fact, he depended on it! That's evident when you read the Psalms, particularly Psalm 3:3, "But thou, O Lord, art a shield for me…." One commentator in the translates this verse to say: "You, Lord, are a shield for my body in this world and a shield for my soul in the World to come" (verse 4).

God can cover you in any situation. You don't need anyone else covering you when you have Him covering you. People may let you down, but God will never let you down. •

**Yella Swamy Kathy,** Bowenpally Zone.

"Children are a heritage from the Lord, offspring a reward from him." Psal.127:3.

We should be grateful to God because he rewarded us with children. Our responsibility is to nurture our children with kingdom values and hand them over to God again for the fulfillment of His purpose in their lives.

"Train up a child in the way he should go even when he is old he will not depart from it" (Prov.22:6).

# Instilling a sense of security in children

**- Apparao**

The ultimate security of our children lies in God and word of God alone. Nothing can give 100 % security to our children. The most important event in every child's life is to know and have relationship with the Creator and Saviour. It gives security, joy, self worth and meaning to our children. For this, parents role is very vital in nurturing the child in God's word from the first day of their birth. Joseph and Mary are the right model for us in nurturing children.

"And Jesus increased in wisdom



> "For parents of young children, the journey of raising Christ followers starts with the task of instilling respect for God and his authority.

and in stature and in favour with God and man." Luke.2:52

In order to put their faith in Jesus, children need to understand several basic truths.

- Their sin and need for a Saviour.
- The significance of Jesus's death and resurrection
- God's faithful presence in a believers life.

One powerful way for these truth to be conveyed in the home is for parents to talk about them and live them out each day, so that children can learn from both our actions and words.

God wants us to focus on true security, because it is one of the most important attributes our children need to thrive in their lives.Security is the primary need in Children. If they have rock solid security or a secure foundation in their relationship with Jesus-

- They are less to struggle with difficulties such as depression, anxiety, eating disorders and self harm behaviours.
- They won't give into peer pressure.
- They will have their deepest needs met in God and will not look to drugs, alcohol and unhealthy relations.

If they find security in Jesus, they will be able to get through difficult times for they in understand that their sense of worth comes from Jesus and not their circumstances. We can teach many important truths to our kids that the Holy Spirit can use to touch their hearts like -

- God made you special
- God forgives you and loves you no matter what
- God is always with you
- God has a plan for you

As we journey through each stage of our children development, we can point them toward spiritual markers that will help them find true faith and become vibrant followers of Christ.

### 1. Spiritual marker for early childhood: Respect

For parents of young children, the journey of raising Christ followers starts with the task of instilling respect for God and his authority.

"The fear of the Lord is the beginning of wisdom" (Ps 111:10).

So how do we instill this respect. Teach our young children these truths:

- God is strong - He can do anything
- God always keeps his promises
- God gives us rules that we must obey
- Even if Momy and Daddy cannot see what you are doing , God sees it
- God disciplines us because he loves us

### 2. Spiritual marker for early elementary year: Wisdom

Wisdom is the ability to apply God's word to lives situations. So to grow in wisdom, our children must learn God's word. From ages 5 to 8 add biblical teaching to your daily routine. Emphasize on **who is God?** Use Bible stories to teach about God.

### What is truth?

Our kids are bombarded with truth claims by the media , teachers and friends. If we are not successful in teaching them the truth and wisdom that comes from the Bible , they will struggle greatly with faith challenges later. We

must regularly include statements like "we can always trust what God says"; "Gods word is always right" and "obey the Bible and you will never be sorry" in our conversations.

### Who is man?

Our humanistic culture treats man as basically good. That's why children often struggle with accepting the Bible's claim that man is sinful. Our children will not appreciate the need of a saviour until they see themselves and others as sinners.

### Who is Jesus?

When our children sitting in a classroom of Hindus, Buddhists and Atheists, will their faith in Jesus stick!?. To withstand these pressures, our children need a secure knowledge of who is Jesus and why he is the only way.

## 3. Spiritual marker for late elementary years: Grace

The primary goal for 9-11 year olds is to receive God's grace. We must do two things. First our children should fully understand the gospel, second ask God to help us discern the authenticity of the decision. So if our children do not come to faith in Christ by the time they are teens, the likelihood begins to quickly decrease that they will do so. To understand our children's faith ask questions, can you explain

1. Why Jesus died on the cross?
2. What does someone have to do to go to heaven?
3. Why do you think you are a Christian?

## 4. Spiritual marker for middle school years: Trust

Young adolescents begin to wonder what their lives will hold. These years are a prime time for discussion. The importance of trusting God with their future. To understand our children's trust on God, ask questions: What does it mean to trust in the Lord? How about with all your heart? Why is God's understanding so much better than yours?

## 5. Spiritual marker for High school years: Perspective

Older teens may begin wrestling with tough questions for the first time- Why is there evil in the world? Why is my teacher so unfair? Why did God let my best friend die in a accident?

So we need to prove the perspective that God is sovereign in all things. Our teens need to hear our stories about the times when God worked difficult things out for good. They need to see us trusting God. Always stay open to our teens questions. Even if they are hard to hear.

"...Fear God and keep His commandments, for this is the whole duty of all mankind" (Eccl12:13b).

May our loving God help us to nurture our children in the word of God and lead them into personal relationship with Jesus Christ so that they may find security in Jesus and follow him wholeheartedly. ●

**Bibliography:**

1. Dr. Larry Crab -"The Marriage Builder"
2. Dr. Tim Kimmel - "Grace Based Parenting"
3. Vivaha Madhuryam

Apparao, Staff, Rangareddy



- P. Nageswara Rao

My name is P. Nageswara Rao. I am from Gangavaram village, Thalluru (Mand), Prakasham (Dist), Andhra Pradesh. I am basically from Hindu background and I am the only member to accept Jesus Christ as Saviour and God in my family. I have completed bachelor's Degreein commerce and Post graduation in social work. Before knowing about Jesus Christ I didn't have proper discipline and guidance. I used to waste my time watching movies and resorted to telling lies.

I did my graduation in Tirupati during 2010 to 2013. During my first year in college, one of my seniors invited me to attend an Evangelistic camp in Chittoor District and I attended it on August 13th, 2010 in Chittoor. 3 things particularly inspired me in that camp.

1. God exists and Jesus Christ is the image of God.
2. God knows and hears everything including my personal life and my prayers.
3. Finally I learned that there is hell and heaven and those who accept Jesus Christ as Saviour are forgiven and shall go to heaven.

By the end of Camp, I repented and confessed about my secret sins. I accepted Jesus Christ as My personal savior and Lord in the Evangelistic Camp on August 15th 2010. After that, I regularly attended Bible studies and retreats. I prayed about my assurance of salvation. God spoke to me in my Quiet time from Mark 2:10. This prayer helped me to recognize God's voice. Later on God helped to improve in prayer and word of God. God helped me to overcome my temptations through the valuable suggestions of a single graduate. He suggested me not to be alone and to think about word of God and studies whenever I have free time. I practiced it and it became a part of my daily life. Even now, I think about the word of God whether in journeys or in my free time.

I attended E Camp, DT Camp, LT

Camp, SMTC, NMTC and few conferences and had the privilege to learn many spiritual things from the life of seniors Students, Graduates and Staffs.

While growing up spiritually, I understood Jesus Christ's love meaningfully. It helped me to maintain close relationship with the Lord and taste God's love. I can't forget his encouragement and his strengthening during times of sorrows and difficult situations.

I was encouraged and inspired by some of the Single Graduates to work for the Lord and to grow spiritually in the Lord. I was Bible study Incharge for one year and a committee member in Tirupati ICEU for one year. After that I attended few Missions programs.

After my graduation, I did a part time job during which I used to have doubts regarding God's calling to me. I was not happy with my part time job but I had a desire to earn money and to get a job. I was not able to concentrate on my studies and wasn't preparing for competitive exams. My heart was always encouraging me to study and meditate on the word of God instead of concentrating on studies and jobs. I felt that God is calling me for fulltime ministry but I was not interested to make up my mind.

One day I shared my thoughts and doubts to my mentor and a staff about this situation. He suggested me to join as a Graduate Helper and simultaneously continue my studies to get clarification on the call. Soon, I was studying and also serving as a Graduate Helper.

In 2015, I was fortunate to attend the SPICON conference. I was encountered by God through a bible verse from Ezekiel 22:30. He was talking about His love and need of the Gospel. For nearly one year I wrestled with God. I took it seriously and had fasting prayer on December 23rd, 2015. I was confirmed about the God's Call for full time Ministry on December 24th, 2015 in My Quiet Time through Jeremiah 12:10-11 and God made me remember the same verse in Ezekiel 22:30.

After that God helped me to go to Jharkhand for missions exposure and I worked as a staff coordinator for 4 Years.

I heartfully thank Tirupati ICEU & EGF and also Chittoor graduates for their support, guidance in my life, bringing me to God, teaching and nurturing me.

## Praising Points

1. For His faithfullness.
2. For selection as a field staff and based in Khammam.

## Prayer points

1. Pray for my family salvation.
2. Pray for my ministry and spiritual growth.

---

**P. Nageswara Rao, Staff Co-ordinator, Khammam**



"The measure of our love for others can largely be determined by the frequency and earnestness of our prayers for them"
- A. W. Pink

# ఆగష్టు 2021
# ప్రార్థనాంశాలు

**నార్త్ తెలంగాణ**

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:
ఆదిలాబాద్ – సహో.లూథర్ కింగ్
కరీంనగర్ – సహో.డి.రాము
స్టాఫ్:
కరీంనగర్ – సహో.ఎన్.మోహన్ & సహోదరి స్నేహ లత
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్ :ఆదిలాబాద్ – సహో. సి.రఘుపతి
స్టాఫ్ కో-ఆర్డినేటర్ : మంచిర్యాల – సహో. కె.కిరణ్ కుమార్

**కాటారం:** ఈ కోవిడ్ పరిస్థితుల్లో దేవుడు అందరిని భద్రంగా ఉంచినందుకు, ఉదయకాల ప్రార్థనలు క్రమంగా జరుగుతున్నందుకు, నూతన ఇజియఫ్ కమిటీని బట్టి స్తుతించండి.

ఔట్‌రీచ్ తాడిచర్ల, మహదేవ్‌పూర్‌ల కొరకు, వార్షిక ప్రణాళిక నెరవేర్పు కొరకు, పరీక్షలకు సిద్ధపడుతున్న వారి కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహం కొరకు ప్రార్థించండి.

**కరీంనగర్:** ఉదయకాల ప్రార్థనలు క్రమంగా జరుగుతున్నందుకు, నూతన ఇయు, ఇజియఫ్ కమిటీలను బట్టి స్తుతించండి.

నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్, గంగాధరలో పరిచర్య ఆరంభించునట్లు, ఇయు, ఇజియఫ్ వార్షిక ప్రణాళిక కొరకు ప్రార్థించండి.

**మెట్‌పల్లి:** ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు, ఇంతవరకు దేవుని కాపుదలను బట్టి స్తుతించండి.

ఇజియఫ్ క్రమంగా జరుగునట్లు, నూతన ఇజియఫ్ కమిటీ, విద్యార్థుల బైబిల్ స్టడీ ఆన్‌లైన్‌లో ఆరంభించునట్లు, అవివాహిత, నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్ కొరకు ప్రార్థించండి.

**జేయన్‌టీయూ కొండగట్టు:** ఇంతవరకు దేవుని కాపుదలను బట్టి స్తుతించండి.

సెమిస్టర్ పరీక్షల సిద్ధపాటు, ఆన్‌లైన్ పరిచర్యలో దేవుని నడిపింపు కొరకు ప్రార్థించండి.

**జగిత్యాల:** ఇంతవరకు దేవుని కాపుదలను బట్టి స్తుతించండి.

డిగ్రీ, అగ్రికల్చర్ విద్యార్థుల పరీక్షలు, ఇయు కమిటీ మంచిగా పనిచేయునట్లు, ఆత్మీయ ఎదుగుదల, బిబియస్ అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

**జేఎన్‌టీయూయూయం:** ఇంతవరకు దేవుని కాపుదల, ఆన్‌లైన్ బైబిల్ స్టడీ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

అందరి ఆత్మీయ ఎదుగుదల, గేట్ పరీక్షలకు సిద్ధపాటు, 1,4 సం॥ సెమిస్టర్ పరీక్షలు, బ్రదర్ అరవిందస్వామి తల్లిదండ్రుల రక్షణ, ఇద్దరు సోదరీల కొరకు ప్రార్థించండి.

**జమ్మికుంట:** గత సంవత్సరములో దేవుని కాపుదలను బట్టి స్తుతించండి.

సిస్టర్ జ్యోతికి ఇంటర్ డిస్ట్రిక్ ట్రాన్స్‌ఫర్ కొరకు, బ్రదర్ రాజ్‌కుమార్‌కు ఉద్యోగం వచ్చునట్లు మరియు ఆత్మీయ ఎదుగుదల, బిబియస్ ఆరంభం, నూతన స్టూడెంట్స్ కాంటాక్ట్స్ కొరకు ప్రార్థించండి.

**వెస్ట్ తెలంగాణ**

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహో. జి. మహారాజ్
మెదక్ – సహో. పి. నరేందర్
స్టాఫ్:
సంగారెడ్డి – సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి ఉష
కామారెడ్డి–సహో.సి.సిహెచ్.నాగరాజ్

**కామారెడ్డి:** డిగ్రీ పరీక్షలు మంచిగా రాయగలిగినందుకు, ఈ కోవిడ్ పరిస్థితుల్లో దేవుడు అందరిని భద్రంగా ఉంచినందుకు, క్రమంగా పరిచర్యకు ఇయు ఇవ్వగలుగుతున్నందుకు, బైబిల్‌స్టడీస్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

అందరికి మంచి ఆరోగ్యం, స్టాఫ్ బ్రదర్ నాగరాజు వివాహం, క్రమంగా పరిచర్యకు ఇయు ఇవ్వగలుగునట్లు, బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, అర్థవంతమైన యంపిసిలు, ఔట్‌రీచ్ సెంటర్స్ బికనూర్, ఉప్పల్‌వాయ్, జరగనున్న పరిచర్య కొరకు ప్రార్థించండి.

**నర్సాపూర్:** పరిచర్యలో ఇంతవరకు దేవుని నడిపింపు, కాపుదలను బట్టి, తాడేపల్లి గ్రాడ్యుయేట్ బ్రదర్ పవన్ కుమార్ బివిఆర్ఐటి కాలేజిలో జాయిన్ అయినందుకు స్తుతించండి.

సెమిస్టర్ పరీక్షలకు సిద్ధపడుతున్న వారి కొరకు, విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, పరిచర్య మరియు చదువును బాలెన్స్ చేసుకొనేటట్లు, బివిఆర్ఐటి కాలేజిలో పరిచర్య కొరకు ప్రార్థించండి.

**జహీరాబాద్:** నూతన ఇయు, ఇజియఫ్ కమిటీలను బట్టి, ఇజియఫ్ అఫిలియేషన్‌కు అప్లై చేసినందుకు, ఇజియఫ్, బిబియస్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

ఇయు పరిచర్య, యంపిసిలు, గాస్పల్ ఈవినింగ్, బ్రదర్ సదానంద గారి తల్లికి లివర్ ఇన్ఫెక్షన్, ఆర్థరైటిస్, బ్రదర్ రమేష్ గారి భార్యకు మానసిక సమస్య నుండి స్వస్థత కొరకు ప్రార్థించండి.

**సంగారెడ్డి:** క్రమంగా ఉదయం, మధ్యాహ్న ప్రార్థనలు, బైబిల్ స్టడీస్, ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు, సిస్టర్ పార్వతికి గవర్నమెంట్ ఉద్యోగం వచ్చినందుకు, సిస్టర్ లావణ్య అంబదాస్

కుటుంబానికి దేవుడు బాబును అనుగ్రహించినందుకు స్తుతించండి.

క్రమమైన ఇజియఫ్, బైబిల్ స్టడీస్, బ్రదర్స్ వీరేషం, సొలోమోన్ ఉద్యోగాల కొరకు, సిస్టర్స్ అవనీల, వెన్నెల వివాహాలు దేవుని చిత్తంలో జరుగునట్లు ప్రార్థించండి.

**పటాన్‌చెరువు:** నూతన కమిటీని బట్టి, బిబియస్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

వార్షిక ప్రణాళిక, జరగనున్న పరిచర్య, విద్యార్థులు మరియు గ్రాడ్యుయేట్స్ పిల్లల చదువుల కొరకు ప్రార్థించండి.

**తూర్పు తెలంగాణ**

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో.వేణు
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:
ఖమ్మం – సహో.దయాకర్
వరంగల్ – సహో.యం.అనీల్
స్టాఫ్:
వరంగల్ – సహో.జి.సందీప్ & సహోదరి సుమ సింధూరి
స్టాఫ్ కో–ఆర్డినేటర్: ఖమ్మం – సహో.పి.నాగేశ్వరరావు

**మథిర:** బిబియస్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

ఇజియఫ్ ఆరంభించునట్లు ప్రార్థించండి.

**పాల్వంచ:** ఇజియఫ్, విద్యార్థినీల బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

గ్రాడ్యుయేట్స్ అందరూ పరిచర్యలో చొరవ తీసుకునేటట్లు, అవివాహిత గ్రాడ్యుయేట్స్ కొరకు ప్రార్థించండి.

**సౌత్ తెలంగాణ**

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నల్గొండ – సహో. సి.హెచ్. రాబర్ట్
మహబూబ్‌నగర్ – సహో. వెంకటస్వామి
స్టాఫ్:
కోదాడ – సహో.సి.హెచ్. ప్రభాకర్
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: మహబూబ్‌నగర్ – సహో. రాజ్ కుమార్
స్టాఫ్ కో–ఆర్డినేటర్: నల్గొండ – సహో.సుధాకర్

**హుజూర్‌నగర్:** ఇబియస్, బిబియస్, ఇజియఫ్‌లు క్రమంగా జరుగుతున్నందుకు, అందరిని దేవుడు ఇంతవరకు కాపాడుతూ వచ్చినందుకు స్తుతించండి.

యంపిసిలు క్రమంగా జరుగునట్లు, నూతన విద్యార్థులు, విద్యార్థి పరిచర్య కొరకు ప్రార్థించండి.

**షాద్‌నగర్:** యంపిసిలు క్రమంగా జరుగుతున్నందుకు, బ్రదర్ స్టీఫెన్ వివాహం మంచిగా జరిగినందుకు స్తుతించండి.

బిబియస్ క్రమంగా జరుగునట్లు, విద్యార్థుల మరియు గ్రాడ్యుయేట్స్ భద్రత కొరకు ప్రార్థించండి.

**కోదాడ:** గ్రాడ్యుయేట్స్ అందరికి దేవుడు మంచి ఆరోగ్యం అనుగ్రహించినందుకు, ఇంతవరకు పరిచర్యలో దేవుని నడిపింపును, కమిటీ మెంబర్స్‌ను బట్టి, బ్రదర్ నాంచారయ్య కోవిడ్ నుండి కోలుకున్నందుకు, స్టాఫ్ బ్రదర్ ప్రభాకర్ కోదాడకు ట్రాన్స్‌ఫర్ అయినందుకు, బ్రదర్ రవి తల్లి కోవిడ్ నుంచి కోలుకున్నందుకు స్తుతించండి.

నూతన వార్షిక ప్రణాళిక, ఇయు, ఇజియఫ్ కమిటీలు, బ్రదర్ నాంచారయ్య కోవిడ్ బలహీనతల నుండి పూర్తిగా కోలుకునేటట్లు, స్థానిక విద్యార్థుల కొరత, సిస్టర్ యశోద ఆరోగ్యం ఔట్‌గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు, పరీక్షలు రాస్తున్న విద్యార్థులు మరియు విద్యార్థుల చదువు, ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

**మిర్యాలగూడ:** ఈ కోవిడ్ పరిస్థితుల్లో దేవుడు అందరిని భద్రంగా ఉంచినందుకు స్తుతించండి.

విద్యార్థుల ఆత్మీయ జీవితం మరియు చదువు, క్రమమైన, అర్థవంతమైన బైబిల్ స్టడీస్, రుక్మిణి భవిష్యత్తు కొరకు ప్రార్థించండి.

**మహబూబ్‌నగర్:** ఇయు, ఇజియఫ్ లు క్రమంగా జరుగుతున్నందుకు, ఉదయకాల ప్రార్థనలు క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

కోవిడ్‌తో బాధపడుతున్న బ్రదర్ రవికుమార్ కుటుంబం, సిస్టర్ ప్రవల్లిక సుఖప్రసవం, ఈసెట్ రాస్తున్న రిక్కి, చంటిల కొరకు ప్రార్థించండి.

**జడ్చర్ల:** ఈ కోవిడ్ పరిస్థితుల్లో దేవుడు అందరిని భద్రంగా ఉంచినందుకు, విద్యార్థినీ, విద్యార్థులకు బిబియస్‌లు క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

నూతన కాంటాక్ట్స్, జరగనున్న పరిచర్య, స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్ కుటుంబాలు, అందరి అవసరాల కొరకు ప్రార్థించండి.

**సెంట్రల్ తెలంగాణ**

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: హైదరాబాద్ – సహో. వై. సత్యవేలు
రంగారెడ్డి – సహో. సి. శ్రీకాంత్
స్టాఫ్:
హైదరాబాద్– సహో.కె.గాబ్రియేల్ & సహోదరి నీతూ మస్సీ
హైదరాబాద్ –సహో.కె.రవికుమార్ & సహోదరి అరుణ కుమారి
రంగారెడ్డి–సహో.ఎ.అప్పారావ్ & సహోదరి సుజానా వెస్లన్
స్టాఫ్ కో–ఆర్డినేటర్: వికారాబాద్ – బి.రామకృష్ణ

**సనత్‌నగర్:** బ్రదర్ సొలోమోన్ పాస్టర్ ట్రైనింగ్‌కు వెళ్ళినందుకు స్తుతించండి.

సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు, నూతన కమిటీ, విద్యార్థుల పరిచర్య కొరకు ప్రార్థించండి.

**బిహెచ్ఇయల్:** ఈ కోవిడ్ పరిస్థితుల్లో దేవుడు అందరిని భద్రంగా ఉంచినందుకు, నూతన ఇజియఫ్ కమిటీని బట్టి స్తుతించండి.

ఈ సం॥ పరిచర్య, అందరి కాపుదల, భద్రత కొరకు, నూతన కాంటాక్ట్స్, బైబిల్ స్టడీస్, యంపిసిలు, సిస్టర్ శశికళకు చెన్నై నుండి హైదరాబాద్‌కు ట్రాన్స్‌ఫర్, సిస్టర్ బ్యూలా వివాహం దేవుని చిత్తంలో జరుగునట్లు ప్రార్థించండి.

**కూకట్‌పల్లి:** ఈ కోవిడ్ పరిస్థితుల్లో దేవుడు అందరిని భద్రంగా ఉంచినందుకు, బిబియస్ మరియు ఇజియఫ్‌లు క్రమంగా జరుగుతున్నందుకు, పూర్తిగా జీతం పొందుకోనప్పటికీ అనేకమంది పరిచర్యకు సమృద్ధిగా ఇస్తున్నందుకు స్తుతించండి.

కోవిడ్ పరిస్థితుల్లో దేవుడు అందరిని భద్రపరచునట్లు, జరగనున్న పరిచర్య, విద్యార్థుల ఆత్మీయ జీవితం, ఇతర విశ్వాసం నుంచి వచ్చినవారు ఆత్మీయంగా బలపడునట్లు, కరోనా థర్డ్‌వేవ్‌లో పిల్లల భద్రత, నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్, బ్రదర్ ప్రేమ్ డానియేల్‌కు ఆపరేషన్ జరిగిన వేలు పూర్తిగా కోలుకునేటట్లు, పాంక్రియాటిక్ సమస్యతో బాధపడుతున్న సిస్టర్ సునీత రామకృష్ణ తండ్రి గారి కొరకు ప్రార్థించండి.

**బోయన్‌పల్లి:** బ్రదర్ బాబి మరియు సిస్టర్ ఎలీనాల కుమారుడు ఆషెర్ ఒక సంవత్సరం పూర్తి చేసుకున్నందుకు స్తుతించండి.

ప్రేయర్ వాక్స్ క్రమంగా జరుగునట్లు, ప్రతి గ్రాడ్యుయేట్ క్రమంగా పాల్గొనునట్లు, ఎంసెట్ ఎగ్జామ్ రాస్తున్న అభిషేక్ కొరకు ప్రార్థించండి.

**నాచారం:** ఈ కోవిడ్ పరిస్థితుల్లో దేవుడు అందరిని భద్రంగా ఉంచినందుకు స్తుతించండి.

సిస్టర్ శ్యామల సుఖప్రసవం, సింగిల్ గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు, విద్యార్థినీల పరిచర్య, స్థానిక విద్యార్థుల కొరకు ప్రార్థించండి.

**జీడిమెట్ల:** ఇంతవరకు దేవుని భద్రత, కాపుదలను బట్టి స్తుతించండి.

విద్యార్థులు పరిచర్య దర్శనమును అర్థం చేసుకొనునట్లు, హాస్టల్స్‌ను రీచ్ అగునట్లు ప్రార్థించండి.

**హెచ్‌సియు:** జరిగిన వేలడిక్టరీని, ఇంతవరకు దేవుని కాపుదల మరియు భద్రతను బట్టి స్తుతించండి.

సెమిస్టర్ పరీక్షలు వ్రాయనున్న విద్యార్థుల కొరకు, విద్యార్థులకు పరిచర్య దర్శనం కొరకు ప్రార్థించండి.

**సైనిక్‌పురి:** ఈ కోవిడ్ పరిస్థితుల్లో దేవుడు అందరిని భద్రంగా ఉంచినందుకు, ఇంటర్ పరీక్షా ఫలితాల్ని బట్టి, ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు, బ్రదర్ ప్రసాద్ కుటుంబం కోవిడ్ నుంచి పూర్తిగా కోలుకున్నందుకు, విజయ్ గేట్‌కు క్వాలిఫై అయినందుకు, కోవిడ్ నుంచి ఇంతవరకు కాపుదలను బట్టి స్తుతించండి.

పరీక్షల ఫలితాల కొరకు చూస్తున్న, కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధపడుతున్న వారి కొరకు, వెన్ను నొప్పితో బాధపడుతున్న సిస్టర్ మాధురి, సయాటికా నొప్పితో బాధపడుతున్న సిస్టర్ ప్రీతీ ప్రవీణ్, సియంసి హాస్పిటల్‌లో చెక్‌అప్ ఉన్న దర్శిత్ కొరకు ప్రార్థించండి.

**వికారాబాద్:** బ్రదర్ నాగరాజు కాలికి సర్జరీ మంచిగా జరిగినందుకు స్తుతించండి.

బ్రదర్ నాగరాజు త్వరగా కోలుకునేటట్లు, సిస్టర్ నీలిమా బిందు సుఖప్రసవం, సిస్టర్ మిన్నో గర్భఫలం కొరకు, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థుల భవిష్యత్తు, కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధపడుతున్న వారి కొరకు ప్రార్థించండి.

**హయత్‌నగర్:** ఈ కోవిడ్ పరిస్థితుల్లో దేవుడు అందరిని భద్రంగా ఉంచినందుకు స్తుతించండి.

వార్షిక ప్రణాళిక, సిస్టర్ శ్రీలత సేఫ్ డెలివరీ, బ్రదర్ గాబ్రియేల్ ప్రమోషన్, ట్రాన్స్‌ఫర్, బ్రదర్ రంగారావు కుటుంబానికి దేవుని కాపుదల, బ్రదర్ జానకిరామ్ కుటుంబ రక్షణ, బ్రదర్ పట్నం బాబుకు ఉద్యోగం, బ్రదర్ శ్రీనుకు వివాహం, బ్రదర్స్ పాల్, కోటేశ్వరరావు పర్మినెంట్ జాబ్, బ్రదర్ విజయ్ కుమార్ లోన్ క్లియర్ కొరకు ప్రార్థించండి.

**ఏయు జోన్:** సిస్టర్ ప్రియదర్శిని పిహెచ్‌డి సబ్మిషన్, సీనియర్ గ్రాడ్యుయేట్ బ్రదర్ శ్యాంప్రసాద్ ఇక్కడికి వచ్చినందుకు, వేలడిక్టరీని బట్టి స్తుతించండి.

విద్యార్థుల ప్రాజెక్ట్ వర్క్, సిస్టర్ పావని పిహెచ్‌డి కొరకు ప్రార్థించండి.

## Premier Institutes

1. Praise God for regular bible studies at IIT Hyderabad.
2. Praise God that we have a weekly time of fellowship for IICT research scholars.
3. Pray that we may have a University Engagement program to have a dialogue with non-Christian students about issues on the campuses and students.
4. Pray for good ministry at IIT Hyderabad, exclusive bible studies at Urdu university, BITS, EFLU, NALSAR.

## Urban Students Department

1. Praise God for the regular bible studies at Kompally and Tarnaka.
2. Praise God that we could start Teens weekly bible study for RR District and it's being conducted regularly every Sunday at 6 pm over zoom with 15-20 students.
3. Praise God that we had a special gathering on the topic 'Life's challenges' with Mr. Andrew Lazarus.
4. Pray for the team (Joel, Calvin, Meena) who are planning the bible studies and the breakout rooms.

## Neighbors

1. Praise God for the Neighbors' envisioning program that happened in the various zones.
2. Pray that Neighbors Interested Groups (NIGs) may start across the state wherever there is scope.
3. Kindly pray as we have planned a pre-evangelistic series for the Urdu university students as a part of university engagement.
4. Pray for the free online course of 'Engaging the Islam' for interested students and graduates.
5. Pray for interfaith sharing program which needs to be planned and executed.

## FIS: International Students

1. Praise God for the meetings with the students every week.
2. Pray that God may open doors to break new grounds.
3. Pray that we may have a refresher program for international students.
4. Pray that students who have gone to their countries should have proper fellowship and settlement in life.
5. Pray for the monthly meet of like-minded people who work among international students in India.



## ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు విజ్ఞప్తి

సెప్టెంబర్ నెలలో వచ్చే ప్రార్థనాంశాలకు ఆగష్టు 15వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు editorvv2018@gmail.com కు పంపించగలరు.



కథానిక

# భయంలో భద్రత

- వి.శ్యామలా కృపారావు

వాతావరణం చల్లగా ఉంది. చెట్ల మధ్యలో నుండి కోయిల ఎంతో మధురంగా పాడుతూ ఉంది. ఆ పాటకు బయట ఆడుకుంటున్న పిల్లలు వంత పాడుతూ ఉంటే, ఆ కోయిల ఇలా కాదు పాడవలసింది అని మళ్లీమళ్లీ కూ కూ అంటూ రాగాలు తీస్తూ నేర్పుతున్నట్లు ఉంది. అలా కోయిలకు పిల్లలు వంత పాడుతూ ఉంటే... ఆ పక్షి మళ్లీమళ్లీ కూయడం వినడానికి చాలా సరదాగా ఉంది! ఆ వాతావరణం చాలా ఆహ్లాదంగా ఉంది.

కానీ ఇవేమీ అరుణకు పట్టినట్లు లేవు. ఎంతో ఆందోళనగా, ఎంతో నిరాశగా... అంతా అగమ్యగోచరంగా ఉంది తనకు. చాలా కొద్ది రోజుల్లోనే తను చదువుతున్న కోర్సు పూర్తవబోతుంది... తర్వాత తన భవిష్యత్తు గురించి ఆలోచిస్తూ ఉంటే తనకు ఎంతో నిరాశ కలుగుతుంది. ఈ పరిస్థితుల్లో ఉన్న ఉద్యోగాలే ఊడుతున్నాయి మరి నాకు ఎక్కడ ఉద్యోగం దొరుకుతుంది? ఉద్యోగమే దొరకకపోతే, నా పరిస్థితి ఏమిటి? అనే ఆలోచనలు కందిరీగల్లా చుట్టుముడితూ ఉంటే ఉక్కిరి బిక్కిరి అవుతూ ఉంది అరుణ పరిస్థితి.

నా భయాన్ని, ఆందోళనను ఎవరితో పంచుకోగలను? నన్ను అర్థం చేసుకునే వారు ఎవరున్నారు? నా తల్లిదండ్రులతో నేను ఈ సంగతులన్ని పంచుకోలేను. నా భయాన్ని వారితో చెప్పుకుంటే వారు కూడా నాలాగే ఆందోళనకు గురి అయ్యే అవకాశం ఎంతో ఉంది. తన ప్రియ నేస్తం కీర్తి గుర్తొచ్చింది అరుణకు. కీర్తి ఎంతో మంచిది. ఎంతో పెద్ద మనసుతో నన్ను అర్థం చేసుకొని చక్కగా కౌన్సిల్ చేయగలదు. తన వయస్సే అయినా ఎంతో అవగాహన కలది. ఓపికగా అన్నీ వివరించి చెప్తుంది. కీర్తి మంచి స్నేహితురాలిగా తనకు దొరకడం తన అదృష్టంగా భావిస్తుంది అరుణ.

అరుణ ఇలా ఆలోచిస్తూ... ఉండగానే తన సెల్ రింగ్ అయ్యింది. చూస్తే ఏముంది? కీర్తి నుండి వచ్చింది. మనసుకు ఎంతో హాయిగా అనిపించింది అరుణకు. సంతోషంగా సెల్ తీసుకుంది. అరుణా! బాగున్నావా? తిన్నావా? మమ్మీ, డాడీ బాగున్నారా? అంటూ ఆత్మీయంగా పలకరించింది. అరుణా, ఎప్పుడూ ఏదో ఒకటి ఆలోచిస్తూ అలా మనసు పాడు చేసుకోకు. నీకున్న భయాలు అందరికీ ఉంటాయి. అలా భయపడుతూ కూర్చుంటే ఎలా? ఆ భయం ఇంకా నిన్ను భయపెడుతుంది. మొదట మనకు కోర్సు పూర్తవనీ, ఆ తర్వాత ఆలోచిద్దాం. సరేగాని, మనం కాలేజీలో ఉండగా నేను చాలాసార్లు పిలిచాను బైబిల్ స్టడీస్‌కు రమ్మని, ఒక్కసారి కూడా రాలేదు. ఇప్పుడు ఎగ్జామ్స్ కూడా లేవు కదా! ఇప్పుడైనా నా కోసం ఒకసారి అటెండ్ అవ్వవా? నువ్వు ఎక్కడికి రానక్కర్లేదు. నీ సెల్ నుండే జాయిన్ అవ్వు. కావాలంటే మమ్మీ ని కూడా పర్మిషన్ అడుగుతాను. నువ్వు మాత్రం

> **“ ఆయన భద్రతలో ఉండాలని ఉభలాట పడింది... ఎందుకుంటే తన భారం... బరువు మోసేవారు ఎవరైనా ఉంటే బాగుండు అని తను ఇన్ని రోజులు పడ్డ ఆవేదనకు జవాబు దొరికింది.**

అటెండ్ అవ్వాలి. దయచేసి మిస్ చేయకు ప్లీజ్. ఇదొక్కసారి కాదనకు. ఒకవేళ నీ భయాలకు, ఆందోళనలకూ జవాబు దొరకవచ్చేమో? ఒకసారి ట్రై చేయి. నేను లింకు, డీటెయిల్స్ అన్నీ మెసేజ్ చేస్తాను. కాదనకే ప్లీజ్ అంది కీర్తి. కీర్తి అలా అడుగుతుంటే కాదనలేకపోయింది అరుణ. పాపం కీర్తి ఎన్నో సార్లు అడిగింది. ఒకసారి అటెండ్ అయితే ఏమౌతుంది. నిజంగా నా భయాలకు పరిష్కారం దొరుకుతుందేమో? అమ్మకు కీర్తి అంటే ఇష్టమే కానీ కీర్తి నమ్ముకున్న ఆ యేసు క్రీస్తు అంటే అస్సలు ఇష్టం లేదు. కీర్తి అమ్మను అడగకముందే అటెండ్ అవటం మంచిది అనుకొని ఓకే సరేలేవే! అటెండ్ అవుతాను అంది అరుణ. ఈ మాట కోసమే ఎంతో కాలంగా, ఎదురు చూనస్తూ ప్రార్థన చేస్తున్న కీర్తికి ఎంతో సంతోషమనిపించింది. దేవా! అరుణతో మాట్లాడు. నిన్ను దాటి పోనీయకు ప్రభూ అంది కన్నీళ్లతో.

మాట ఇచ్చినట్టుగానే... అటెండ్ అయింది అరుణ.

‘పర్పస్ ఆఫ్ లైఫ్’ అనే స్క్రీన్ ఉంది. ఏదో ప్రేయర్ అనుకున్నానే. ఏంటిది? అనుకుంది.

ఈ సాయంకాలపు చల్లని వేళ ఈ గ్యాదరింగ్‌కు అటెండ్ అయిన మీ అందరికీ మా హృదయపూర్వక ఆహ్వానం తెలియజేస్తున్నాం. ఎవరు లీవ్ అవ్వకుండా చివరి వరకు ఉండి మన జీవితాలకు ఉన్న ఉద్దేశం తెలుసుకుందాం. మీరు అందరూ మీ ఫోన్ నేమ్‌తో కాకుండా మీ పేరు మీరు చదువుతున్న కోర్సుతో రీనేమ్ చేసుకోవాలని కోరుకుంటున్నాం అంది కీర్తి. కీర్తి అలా మాట్లాడగానే పార్టిస్పెంట్స్ లిస్టు చూసి వచ్చిన 75 స్టూడెంట్స్‌ను చూసి ఆశ్చర్యపోయి ఏమి చెప్తారో వినాలని ఆసక్తి కలిగింది అరుణకు. తర్వాత ఒక అమ్మాయి పాడిన “నీ జీవితం–విలువైనది ఏనాడు ఏమరకు శ్రీ యేసు నామం–నీకెంతో క్షేమం ఈనాడే యోచించుమా! అని పాడిన పాట అరుణకు ఎంతో నచ్చింది. ఎంతో ఆలోచింప జేసింది.

స్పీకర్‌ను కీర్తి పరిచయం చేస్తుంటే ఎవరోలే అనుకుంది. తీరా చూస్తే ఆ అనూషనే!... పిహెచ్‌డి చేస్తున్న అనూష. క్యాంపస్‌లో కనబడగానే ఆప్యాయంగా పలకరిస్తుంది. ఎంతో బిజీగా ఉంటుంది. ఆమె ఏం చెప్తుందో వినాలని ఆసక్తి కలిగింది.

నేటి తరం యువత, వాళ్ళు ఎదుర్కొంటున్న కష్టాలు, వారిని పెడదారి పట్టిస్తున్న విషయాలు, భవిష్యత్తు గురించిన ఆందోళనలు... అన్నీ చక్కగా పవర్ పాయింట్ ప్రజెంట్ చేస్తూ వివరించింది. వింటూ, చూస్తూ ఉంటే ఎంతో బాగా అన్పించింది అరుణకు. మధ్య మధ్యలో అడిగిన ప్రశ్నలకు వచ్చిన గర్ల్స్ అందరూ చాట్ ద్వారా జవాబివ్వడం... అనూష వారిని అప్రిసియేట్ చేయడం చాలా నచ్చింది. మధ్యలో థమ్స్‌అప్స్, డిజిటల్ క్లాప్స్ అన్నీ చాలా బాగున్నాయి.

అప్పటి వరకు... నవ్వుతూ... ఆట పాటలతో సాగిన అనూష ఉపన్యాసంలో గంభీరత చోటు చేసుకొంది. “నీ జీవితంలో ఉద్దేశ్యం అనేది నీ వ్యక్తిగత మన:శాంతి కంటే సంతోషం కంటే చాలా గొప్పది... నీ అభివృద్ధి కంటే... నీ పగటి కలల కంటే... నీ కోరికల కంటే గొప్పది. ప్రసిద్ధి గాంచిన పుస్తకాలు... సినిమాలు... పోల్చి చూసినప్పుడు నిజ జీవితానికి వాటికి చాలా వైవిధ్యం ఉంటుంది. నీకు నీవుగా నీ జీవితాన్ని ఏ మాత్రం వెలుగులోనికి తెచ్చుకోలేవు. బహుశా ఇప్పటికి చాలా ప్రయత్నించి ఉండవచ్చు. నిన్ను సృష్టించిన సృష్టికర్త మాత్రమే నిన్ను, నీ భావోద్రేకాలను అర్థం చేసుకోగలడు. ఆయన ఒక గొప్ప ప్రణాళికతో నిన్ను సృష్టించాడు. ఏదో యాదృచ్ఛికంగా, అనుకోకుండా నీవు ఈ లోకంలోనికి రాలేదు. ఆ సృష్టికర్తనే మానవరూపిగా నిన్ను వెదుక్కుంటూ వచ్చాడు. నీవు ఆయనను తెలుసుకోవడం ద్వారా సృష్టికర్త, ప్రేమామయుడైన ఆ దేవుడు నీ పట్ల కల్గిన ఉద్దేశ్యాన్ని తెలుసుకోగలుగుతావు...” అని అనూష తన జీవితపు ఉద్దేశ్యాన్ని తను ఎలా తెలుసుకుందో చెప్తూ ఉంటే... అరుణ తన జీవితాన్ని పరిశీలించుకుంది. ఇంకా తెలుసుకోవాలనుకుంది. చాట్ ద్వారా చాలా ప్రశ్నలకు జవాబు తెలుసుకొంది తన జీవితపు భారాన్ని ఆ సృష్టికర్తయైన దేవునికి అప్పగించి సేదతీరాలని....

ఆయన భద్రతలో ఉండాలని ఉబలాట పడింది... ఎందుకుంటే తన భారం... బరువు మోసేవారు ఎవరైనా ఉంటే బాగుండు అని తను ఇన్ని రోజులు పడ్డ ఆవేదనకు జవాబు దొరికింది. నిశ్శబ్దంగా తన పాపాలు ఒప్పుకుంటూ... తన జీవితాన్ని సృష్టికర్త అయిన యేసు ప్రభువుకు సమర్పించింది. తన భారమంతా తీరి దూదిపింజలా హృదయం తేలికవుతుంటే మనసులో మనసారా కృతజ్ఞతలు తెలుపుకుంది. తన సృష్టికర్తను పొగుడుతూ... రాగాలు తీస్తున్న కోకిల గానం మృధుమధురంగా అరుణ చెవులను తాకి ఆహ్లాదపరిచింది. ●

వి.శ్యామలా కృపారావు, టీచర్ మరియు ఎ.జి.జోన్‌లో గ్రాడ్యుయేట్



# సైలస్ ఫాక్స్

(1893-1982)

## ద వైట్ ఫాక్స్ ఆఫ్ ఆంధ్ర

- రూత్ వినయ్

సైలస్ ఫౌలర్ ఫాక్స్ ఆంధ్ర ప్రదేశ్‌లో 51 సం॥రాలకు పైగా అత్యుత్తమమైన, ఆసక్తికరమైన, అసాధారణమైన పరిచర్య చేసిన మిషనరీ. అతనిని 'ది వైట్ ఫాక్స్ ఆఫ్ ఆంధ్ర' అని పిలిచేవారు. స్వదేశాన్ని విడచి మన దేశానికి వచ్చి, ఇక్కడి భాషను నేర్చుకొని గొప్ప పరిచర్యను జరిగించిన ఫాక్స్ గారి జీవిత విశేషాలను తెలుసు కొనడం మనకు ఎంతో ఆశీర్వాదం మరియు పరిచర్యలో పోత్సాహకరం కాగలదు. 80 ఏళ్ళ వయసులో టొరొంటో బైబిల్ కాలేజీ వారు అతనిని సన్మానిస్తూ " ఏ మ్యాన్ విత్ ద హార్ట్ ఆఫ్ వైకింగ్ అండ్ సింపుల్ ఫైయిత్ ఆఫ్ ఏ చైల్డ్" అని ప్రశంసించారు.

### బాల్య జీవితం

సైలస్ ఫాక్స్ కెనడా దేశంలోని 'అల్‌బర్టా' అనే పట్టణంలో 1893 డిసెంబర్ 23న కాలేబ్ మరియు టెస్సి ఫాక్స్ దంపతులకు మూడవ సంతానంగా జన్మించాడు.

ఆయన పుట్టిన 23 రోజులకే తన తండ్రిని కోల్పోయాడు. ముగ్గురు పిల్లల పోషణాభారమును భరించలేక తల్లి రాబర్ట్స్ అనే వ్యక్తిని పునర్వివాహం చేసుకుంది. కాని అతడు త్రాగుబోతుగా భార్యను బాధించేవాడు. అతని తల్లి ఒంటరిగా పిల్లలను పోషించుటకు నిశ్చయించుకుంది. బాలుడైన ఫాక్స్ నాలుగున్నర సం॥రాలకే స్కూలులో చేరి చదువులో చురుకుగా ఉండేవాడు. కాని 12 సం॥రాల వయసులో కుటుంబాన్ని పోషించుటకు గాను చదువు మానివేసి ఉద్యోగంలో చేరవలసి వచ్చింది. ఒక వాయిద్యాలు తయారు చేసే కంపెనీలో ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 6 గం॥లకు పనిచేసేవాడు. 14 సం॥రాల వయసులో ఒక వ్యాపారి వద్ద గుమస్తాగా కుదిరి లెక్కలు వ్రాసేవాడు. తన ముందున్న భారమైన పని నిమిత్తం దేవుడు ఆయనను ఈ రీతిగా తర్ఫీదు చేశాడు.

చిన్నవానిగా ఉన్నప్పుడు బాప్తిస్మం తీసుకున్నాడు గాని నిజమైన మారుమనస్సు పొందలేదు. ఒకసారి మిషనరీలు వచ్చి మాట్లాడిన తరువాత ఇతర దేశాలకు వెళ్ళి సేవ చేయాలనే ఆశగలవారిని నిలబడమనగా ఫాక్స్ కూడా లేచి నిలబడ్డాడు.

ఫాక్స్‌కు చిన్నతనంలో సినిమాకు వెళ్ళడం ఎంతో ఇష్టమైన పని. తాను ఒక సినీ నటుడు కావాలని ఆశించాడు. అతడు మంచి నటనా చాతుర్యం కలవాడు. పాటలు పాడడం, తన స్వరాన్ని పాటలకు అనుగుణంగా మార్చడం నేర్చుకున్నాడు. కామెడీ చేస్తూ పిల్లలను సంతోషపరిచేవాడు.

### రక్షణానుభవం

18 సం॥రాల వయసులో ఫాక్స్ జీవితంలో ఒక గొప్ప మార్పు జరిగింది. తన నటనా చాతుర్యంతో వేదిక నెక్కి ప్రయత్నించాలా లేదా ప్రభువును నమ్మి సేవ చేయాలా? అనే సందిగ్ధతలో ఉన్నాడు. ఆ సమయంలో ఒక త్రాగుబోతు ఫాక్స్‌తో ఈ విధంగా అన్నాడు. "ఫాక్స్! త్రాగుబోతువైన నానుండి ఒక పాఠం నేర్చుకో. ప్రభువును నీ స్వంత రక్షకునిగా అంగీకరించు. నావంటి భయంకరమైన ముగింపు నీకుండదు. ఉచితంగానే ఈ

> “ఆ తరువాత భారతదేశానికి రావలెనని ఏర్పాటు చేసుకొని దేవుడు సహాయం చేస్తాడన్న దృఢ విశ్వాసంతో వారు తమ ప్రమాణాన్ని ప్రారంభించారు.

మంచి అనుభవాన్ని క్రీస్తును నీవు నమ్ముకొనుట ద్వారా పొందగలవు”. ఆ తరువాత ఫాక్స్ జీవితంలో రక్షణ కార్యం జరిగింది. తన ఇంటిలోని చీకటి గదిలో కూర్చుని పాపంలోను, చచ్చినవాడిన ఆవేదనతో యుండగా, ప్రభువు ఫాక్స్‌ను సమీపించి, “ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగజేతును” (మత్తయి 11:28) అని చెప్పాడు. అక్కడే మోకరించి ప్రభువును హృదయంలో చేర్చుకున్నాడు ఫాక్స్. ఆ తరువాత ఆనందం, సమాధానం తన లోనికి వచ్చాయి. దేవుని నమ్మిన తరువాత సహవాసం ప్రాముఖ్యమైనది. ‘ఆంద్రు ఇమ్రి’ అనే శక్తిగల సంఘ కాపరి సహవాసానికి క్రమంగా వెళ్లేవాడు ఫాక్స్. ఒకనాడు ఆయన ఫాక్స్‌తో ‘నీవొక ఆత్మల సంపాదకుడవు కావాలి’ అని పలికాడు. ఫాక్స్ ఆ భారంతో ఇంటికి వెళ్ళి ప్రార్థించాడు.

మరుసటి దినం తన ఆఫీసు ముగించే సమయంలో ఒక వ్యక్తి ‘ఇంటికి వెళ్ళక ఆలస్యంగా వున్నావే” అని ఫాక్స్‌తో అన్నాడు. బయటకు వెళ్తున్న ఆ వ్యక్తితో ‘నీవు రక్షించబడ్డావా’ అని అడిగాడు. లేదు కాని రక్షింపబడాలనే ఆశ ఉంది అన్నాడు. ఆ సమయంలో ఫాక్స్ గారి చేతిలో బైబిల్ లేదు. కాని ఆ వ్యక్తి తన జేబులో నుండి కొత్త నిబంధన గ్రంధాన్ని తీసి “ఈ పుస్తకం నీకు పనికిరాగలదేమో, ఎవరో నాకిచ్చారు, కాని నేను చదువలేదు” అన్నాడు. ఫాక్స్ గారికి బైబిల్‌లో చాలా వచనాలు తెలియనప్పటికీ రోమా 12:11 తీసి చదివాడు. ప్రభువును నమ్మి మంచి క్రైస్తవునిగా నీవు ఉండగలవని అతనికి చెప్పాడు. ఆ వ్యక్తి తీర్మానం చేసికొని రక్షించబడి చాలా సంతోషంతో వెళ్ళాడు. ఆ దినం నుండి ఆత్మలను సంపాదించవలెననే భారం ఫాక్స్ గారిలో అధికమయ్యింది. తాను పనిచేస్తున్న ఆఫీసు పై అంతస్తులో ఒక అరగంట బైబిల్ తరగతులను నడుపుటకు అనుమతి తీసుకొని క్రమంగా జరిపేవాడు. బైబిల్ కాలేజీలో చేరి సాయంకాల తరగతులకు హాజరయ్యేవాడు. వాక్యం వైపు ఆకర్షించబడి మోకాళ్ళపై వాక్యం ధ్యానించుట నేర్చుకున్నాడు.

### భారతదేశమును గూర్చి భారం

భారత దేశంలో సేవ చేయుటకు రావలెనన్న మనసు మొదటిలో ఫాక్స్ గారికి లేదు. ఎందుకనగా భారత దేశం అప్పుడు బ్రిటిష్ పరిపాలనలో ఉన్నందున సువార్త బాగా వ్యాపించియుంటుందని అతడు తర్కించాడు. అతనికి ప్రపంచ పటంలో భారత దేశం చిన్నదిగా, ఆఫ్రికా పెద్దదిగాను కన్పించేది. ఒకసారి మిషనరీ ఒకరు బైబిల్ కళాశాలలో భారత దేశం గురించి అక్కడి సేవ గురించి చెప్పగా, యవ్వనస్తులను ఆకర్షించడానికే వీరు ఇలా చెప్తున్నారని అతడు తలంచాడు. కాని మరునాడు ఫాక్స్ గారితో “యవ్వనుడా! నీ జీవితంలో ప్రభువు కొరకు ఏమి చేయవలెనని ఉన్నావు” అని అడగగా భారత దేశంలో కాకుండా మరెక్కడైనా సేవ చేసెదనని పలికాడు. రెండు దినములైన తరువాత అతడు ఆత్మలో ప్రేరేపింపబడి ఆ మిషనరీని “భారత దేశంలో సువార్త వినబడని పల్లెలున్నవా” అని అడుగగా, అనంతపురం జిల్లా మడకసిరలోని 300 పల్లెలకు నేటికి సువార్త అందలేదని చెప్పిరి. అలాంటి స్థలానికి వెళ్ళి సేవ చేయాలని ఫాక్స్ గారు నిశ్చయించుకున్నాడు.

భారత దేశానికి వచ్చుట అంత సులువుగా జరగలేదు. కాని అద్భుతమైన రీతిగా దేవుడు ఆటంకములన్నిటిని తొలగించాడు. అప్పటికే వివాహం నిశ్చయమైనందున ‘ఎమ్మా’ అను ఆ యువతితో కలిసి భారతదేశం వచ్చుటకు సిద్ధపడిరి. ప్రయాణ ఖర్చులు కూడా వారే సమకూర్చుకొనవలసి వచ్చెను. 1916వ సం॥ నవంబరు 25న వారిరువురు భారతదేశమునకు బయలుదేరారు.

వారు భారతదేశం బయలుదేరక ముందు వారి వివాహం ఎంతో నిరాడంబరంగా జరిగింది. “వివాహమంతా పరిగెత్తినట్లుగా జరిగింది. అప్పటి నుండి ఇప్పటి వరకు సేవలో పరుగెత్తుచునే ఉన్నాం” అని ఎమ్మా తన వివాహ విషయమై ఎవరైనా ప్రశించగా బదులిచ్చేది.

అది మొదటి ప్రపంచ యుద్ధ కాలం (1914 –1918) కనుక వారికి అమెరికా దేశం వరకే పాస్‌పోర్ట్ ఇచ్చారు. అక్కడి నుండి భారత దేశం వరకు వెళ్ళుటకు డబ్బులు లేనందున హాంకాంగ్ వరకు పడవలో వెళ్ళి అక్కడి నుండి సిలోన్‌కు, ఆ తరువాత భారతదేశానికి రావలెనని ఏర్పాటు చేసుకొని దేవుడు సహాయం చేస్తాడన్న దృఢ విశ్వాసంతో వారు తమ ప్రమాణాన్ని ప్రారంభించారు.

### ఆంధ్ర ప్రదేశ్‌లో పరిచర్య

అనంతపురం జిల్లాలోని హిందూపురమునకు వచ్చి కొద్ది నెలలు తెలుగు నేర్చుకుంటూ నివసించారు. పురుషులు నుదుటి మీద మూడు నామములు

కలిగియుండుట చూసి ఆశ్చర్యపడేవారు. ఒక బ్రాహ్మణ ఉపాధ్యాయుడు తెలుగు నేర్పెడివాడు. తెలుగు నేర్చుకొనుట ప్రారంభించిన రెండు నెలలకే హిందూపురంలోని మార్కెట్‌లోనికి వెళ్ళి మొదటిసారిగా ప్రసంగించారు. మడకశిరలోని పల్లెలకు కొన్నిసార్లు నడుచుచూ, కొన్నిసార్లు సైకిల్‌పై, మరికొన్ని సార్లు ఎద్దుల బండిపై మరికొన్ని సార్లు గుఱ్ఱంపై వెళ్ళుచూ సేవచేసేవారు. సువార్త ప్రకటించేటప్పుడు అనుకూలమైన స్థలం చెట్టు నీడలోనో, వీధిమూలనో ఏర్పరచుకొని పాటపాడిన తరువాత సువార్తను ప్రకటించి పత్రికలను పంచి, వ్యక్తిగతంగా మాటలాడి ప్రజలను ప్రభువు నొద్దకు నడిపించేవారు. మధ్యాహ్నపు వేళ ఎద్దుల బండిలోనే విశ్రాంతి తీసుకునేవారు. సాయంత్రం లాంతరు సహాయంతో సువార్తను ప్రకటించేవారు. పల్లెలకు వెళ్ళినప్పుడు ఒక గుడారం వేసికొని సుమారు వారం దినాలు అందులో నివసించుచూ సువార్తను ప్రకటించేవారు. ఎమ్మా గారు గృహాలను దర్శిస్తూ ఎక్కువగా వ్యక్తిగతమైన సేవ జరిగించేవారు. భారత దేశమునకు వచ్చిన తరువాత వారికి ఆరుమంది సంతానం కలిగారు.

ఒకమారు ఒక వ్యక్తి వారి వద్దకు వచ్చి కోపంగా ఎవరి అధికారంతో ఇక్కడ గుడారం వేశారని ప్రశించాడు. దానికి ఫాక్స్ గారు ప్రభువైన యేసు క్రీస్తు ఆజ్ఞ ప్రకారంగా ప్రతి స్థలమునకు వెళ్ళి సువార్తను ప్రకటించుచున్నామని జవాబిచ్చాడు. మీరు గుడారం తీసి, ఇక్కడనుంచి వెళ్ళిపొమ్మని గట్టిగా ఆజ్ఞానించాడు. ఫాక్స్ గారు అతనితో నేను ముందు ప్రార్థించెదనని చెప్పి తెలుగులో ప్రార్థించాడు. కన్నులు తెరచి చూడగా ఆ వ్యక్తి గుఱ్ఱమును వెనుకకు వెళ్ళుట గమనించాడు. మరెన్నడు ఆ వ్యక్తి కనిపించలేదు. ఆయన సువార్త ప్రకటించుచుండగా వందల మంది ప్రజలు సువార్తను వినేవారు. అనేకులు ప్రభువును విశ్వసించేవారు. అనేకమంది పూజారులు ఫాక్స్ గారి నుంచి సువార్త ప్రతులను అడిగా తీసుకునేవారు.

భారత దేశపు వస్త్రధారణను ఆయన ప్రేమించేవారు. ఇక్కడి ఆహార పదార్థాలను భుజించడం అలవాటు చేసుకున్నారు. పలు ప్రాంతాలలోని నీరు త్రాగడం వల్ల అనేకసార్లు ఆనారోగ్యమునకు గురయ్యేవారు. దేవుని కృపవలన ప్రాణాపాయాల నుండి పలుమార్లు కాపాడబడ్డాడు. 1925 నుండి 1968 సం॥ వరకు అనేక సంఘాలలో, ఆంధ్ర ప్రాంతమంతటా పట్టణాలలో వందల కొలది పల్లెలో తిరిగి సువార్తను అందించారు.

ఆయన భార్య 'ఎమ్మా' అన్ని విధాల పరిచర్యలో ప్రోత్సాహకరంగా ఉండేది. ఆమె కలిగిన వాటిలో తృప్తిచెంది, సేవాభారం కలిగిన స్త్రీ. 'క్రైస్తవ నిరీక్షణ' అనే మాసపత్రికను నడిపించుటలో ఆమె నమ్మకంగా కృషి చేసింది. వారు అద్దె ఇంట కాపురం ఉండగా వారి జీవితాన్ని గమనించన హైందవ యజమాని ఆమెను ఒక మహా తల్లిగా వర్ణించెడివాడు. "సంపూర్ణమైన విధేయత చూపుచూ, సమయోచితమైన సలహాలను, ప్రేమ పూర్వకమైన హెచ్చరికలను ఆమె ఇచ్చెడిది" అని సన్నిహితులు ఎమ్మా గురించి తెలిపేవారు.

## ముగింపు

ఫాక్స్ మరియు ఎమ్మా 1968లో భారత దేశం నుండి కెనడా దేశానికి వెళ్ళారు. ఆనారోగ్యంతో ఉన్న ఎమ్మాను పిల్లలను కెనడాలోనే వదిలి ఆయన పలుమార్లు భారత దేశమునకు వచ్చి ఆంధ్ర మరియు ఇతర రాష్ట్రాలలో సంఘాలను బలపర్చారు. 1968వ సం॥ చివరిసారిగా ఆయన భారత దేశమును దర్శించారు. 'భారత దేశం ప్రార్థనా దళం' గా కొద్దిమంది ఆత్మీయులతో కలిసి భారత దేశం నిమిత్తమై వారు ప్రార్థించేవారు. 1975లో ఫాక్స్ గారు నడవలేక పోయినప్పటికీ చక్రాల కుర్చీలో కూర్చొని కెనడాలోని పలు ప్రాంతాలను దర్శించి సువార్త సేవను జరిగించారు. భారత దేశానికి టేపు ద్వారా వర్తమానాలను పంపేవారు. 'నాకు సేవలో పదవీ విరమణ లేదు' అని ఆయన తరుచూ అనేవారు. 90 సం॥రాలు జీవించిన ఫాక్స్ గారు 1982 మేలో ప్రభువు నందు నిద్రించారు.

సైలస్ ఫాక్స్ గారి ప్రసంగాలు యుఇయస్ఐ వ్యవస్థాపకులైన ప్రొఫెసర్ ఇనాక్ గారిని ఎంతో ప్రభావితం చేశాయి. "యెహోవా ఉత్తముడని రుచి చూసి తెలిసికొనుడి" అని ఆయన చేసిన ప్రసంగం ఇనాక్ గారి హృదయాన్ని కదిలించింది. పరిణామ సిద్ధాంతానికి బైబిల్‌కూ సంబంధాన్ని కనిపెట్టే దిశలో తయారు చేసిన 50 పేజీల నోట్స్‌ను తీసుకొని సైలస్ ఫాక్స్ గారిని కలిసిన ఇనాక్ గారితో "డార్విన్ సిద్ధాంతం నరకంలో ఉంది" అని ఆయన అన్నారు. ఆ సమాధానం ఇనాక్ గారికి తృప్తిని ఇవ్వలేదు. అయినప్పటికీ తరువాత దినాలలో ఒప్పింపబడి ఏప్రిల్, 1931లో మద్రాస్‌లోని బ్రాడ్ వే చర్చిలో ఫాక్స్ గారిచే బాప్తిస్మం తీసుకున్నారు. •

(పై వ్యాసాన్ని లోగోస్ పబ్లిషర్స్ వారు ప్రచురించిన 'విశ్వాస వీరులు' అనే పుస్తకం మరియు యుఇయస్ఐ వారు ప్రచురించిన 'ఆయన అడుగుల్లో' అనే పుస్తకం ఆధారంగా వ్రాయబడింది)

రూత్ వినయ్, గ్రాడ్యుయేట్, కూకట్‌పల్లి



# ఆసిఫాబాద్







**– సి. రఘుపతి**

■ **విద్యార్థులు: 4020** ■ **కళాశాలలు: 13** ■ **సింగిల్ మెన్: 1** ■ **ఇబియస్: 1** ■ **బిబియస్: 1**

■ **ఇయు విద్యార్థులు: 6 బాలికలు**





కొమరంభీం జిల్లాలో జిల్లా కేంద్రమైన 'ఆసిఫాబాద్' కు ప్రత్యేకమైన స్థానం ఉంది. గోండ్ అమరవీరుడు కొమరంభీం పేరు మీద ఈ ప్రాంతానికి 'కొమరంభీం ఆసిఫాబాద్'గా పేరు వచ్చింది. పరిచర్య పరంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 'ఆసిఫాబాద్'ను 2020–21కు గాను ఫోకస్ ఏరియాగా నిర్ణయించడమైంది. ఈ ప్రాంతం గురించి మనకు రెండు విషయాలు తెలుస్తాయి. ఒకటి, ఇక్కడ 'ఆపిల్' పండ్లు బాగా పండుతాయి. రెండవది, కొమరంభీం అనగానే మనకు ఒకరకమైన భీకర అనుభూతి కల్గించే పదం. ఉద్యమాలకు ఇల్లులాంటింది.

ఈ ప్రాంతం అడవితో, చక్కటి ఘాట్ రోడ్లతో సందర్శకులను ఆకర్షిస్తుంది. దీనిలో ఎక్కువగా గోండ్లు, గిరిజన జాతులవారు ఎక్కువగా ఉంటారు. పులులు, రకరకాల జంతువులు ఈ అడవిలో ఉంటాయి.

ఆసిఫాబాద్‌లో ఎస్సి, ఎస్టీ మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలలు, హాస్టల్స్ చాలా ఉంటాయి. గిరిజన విద్యార్థులు ఎక్కువగా వీటిల్లో చదువుతుంటారు. ఇటువంటి ప్రాంతాన్ని క్రీస్తు కొరకు కొంతమంది విద్యార్థులను గెలవాలని బ్రదర్ లాజరస్ గారు స్టేట్ సెక్రెటరీగా ఉన్నప్పుడు బ్రదర్ స్టాన్లీ జోన్స్, బ్రదర్ టి.డేవిడ్ (డిగ్రీ లెక్చరర్) ఆ ప్రాంతంలో 'గాస్పల్ ప్రోగ్రామ్'ను బ్రదర్ డేవిడ్ గారి రూమ్‌లో నిర్వహించారు. ఈ ప్రాంతంలో పరిచర్య అభివృద్ధికై జిల్లాలోని గ్రాడ్యుయేట్స్ ప్రార్థన చేస్తున్నారు.

బ్రదర్ చంద్రం స్టాఫ్‌గా పనిచేస్తున్నప్పుడు 'వన్ డే ప్రోగ్రామ్' నిర్వహించారు. పాస్టర్ జాషువా గారిని పరిచయం చేసుకొని ప్రేయర్ వాక్స్ చేస్తుండేవారు.

క్రమంగా అందరి ప్రార్థన, దేవుని కృపను బట్టి స్టాఫ్ బ్రదర్ నెహెమ్యా విజిట్స్‌ను బట్టి, 4 విద్యార్థులతో 'ఇబియస్', 6 విద్యార్థినీలకు 'బిబియస్' ప్రారంభించుటకు దేవుడు కృప చూపించాడు. నర్సారావ్ పేట ఇయు, ఇజియఫ్ ఆసిఫాబాద్ కొరకు ప్రార్థిస్తూ, దీనిని అడాప్ట్ చేసుకున్నారు. ప్రస్తుతం బాలురకు ఒక ఇబియస్, బాలికలకు ఒక బిబియస్ జరుగుతుంది. బ్రదర్ ప్రవీణ్ ఎస్టీ రెసిడెన్షియల్‌లో టీచర్‌గా పని చేస్తూ ఆదిలాబాద్ నుండి ఆసిఫాబాద్ వెళ్ళి వస్తున్నారు. ఈ ప్రాంతానికి గ్రాడ్యుయేట్స్ వచ్చులాగున ప్రార్థించండి.

**సి. రఘుపతి,** స్టాఫ్, ఆదిలాబాద్

Biblical Character



# The beauty of the brotherhood

*(A transforming life study of Onesimus)*

**- Suma Sundeep**

One of the people through whom Paul chose to deliver the letter to Colossians and Ephesians was a man named Onesimus. Onesimus was originally from Colasse. Philemon was a well-to-do Roman citizen from Colasse who likely met Paul during his missionary journey through Ephesus. When Paul's co-worker Epaphroditus started a church in Colasse, Philemon became a leader of the church that met in his house. Onesimus was a slave of Philemon. He ran away from Philemon probably after a theft. Eventually, Onesimus met Paul in prison at Rome

> **Fundamental relationship between believers is that of forgiven sinners who are now brothers and sisters in the Lord.**

and became a Christian where he grew in Christ and was a great help to Paul during Paul's imprisonment. Onesimus means useful in Greek. During A.D 62, Paul writes the letter to Philemon for reconciliation between Philemon and Onesimus and he mentions Onesimus in Col 4:9 also.

**Main points**

1. Onesimus ran away from Philemon and was unprofitable.
2. In Rome, Onesimus became a follower of Jesus. He had been helping Paul in prison.
3. But now Paul needed him to return to Colasee (Philemon).
4. Paul tells Philemon that while he had been formerly useless now he could be useful to both of them.
5. Paul writes about Onesimus as his own heart and his son.
6. Even though it was a difficult journey to return to Philemon, Onesimus decided to reconcile with his master.

**Application**

**1. Unprecedented transformation**

The power of the gospel to transform individual lives and human relationships is vividly portrayed. Onesimus had experienced the transforming power in his life. Formerly, he was useless but now he is indeed useful. Paul, therefore, urged his friend Philemon to form a new relationship with Onesimus, his runaway slave. The life of Onesimus elucidates 2 Cor 5:17, "Therefore if anyone is in Christ, he is a new creation. The old has passed away, behold the new has come."

**2. Identity of the transformed Christian**

This should remind the church today that the fundamental relationship between believers is that of forgiven sinners who are now brothers and sisters in the Lord. Economic status, wealth, ethnicity, family background and other social distinctions are all secondary to our new identity in Christ as God's sons and daughters. Our union with Christ and thus with all those who are also in Him transcends all cultural and social barriers.

**3. The transforming gospel and the social order**

The Bible affirms the personal dignity of every human being because God does not want human beings to be enslaved to other human beings. We must work diligently to end all modern forms of unjust, social institutions such as slavery, social hierarchy but we do so in the knowledge that even the best social systems cannot deliver true peace if Christ is not present and even the worst social systems cannot take away our joy if Christ is present.

**4. Transformed people and the message, ministry of reconciliation**

Onesimus who has been transformed by the gospel is now ready to reconcile with Philemon. It is because of 1 Cor 5:18, "All this is from God, who reconciled us to Himself through Christ" which is the ministry of reconciliation. How does that happen? Here is the message of reconciliation, 19v, "That God was reconciling the world to himself in Christ, not counting people's sins

against them". Ministry of reconciliation speaks of what to do and the message says how to do that. People who got reconciled to God ought to reconcile with a fellow believer that is depicted in the ministry of reconciliation. Often reconciliation doesn't happen because the message is not fully understood. The message is clear, "not counting people's sins against them". So, people who are transformed by the gospel are touched by the ministry and message of the reconciliation whereby they forgive each other and participate in the beauty of brotherhood.

### 5. Transformed people reconcile with their communities

Onesimus after getting transformed went back to his place, people and work. Not that it is a mandate to do so but it has become inevitable for Onesimus. His new identity, union with God did not hinder his past relations, work field, etc.. A grave mistake believers do often is that they alienate from their people. Of course, a few are thrown away from home for the faith and that is a different story. When we become believers, we tend to flock with the believers community ignoring our existing relations and people around our vicinity in which reconciliation doesn't happen much.

### 6. Transformed people become servants to their fellow brethren

Onesimus was a servant to Philemon but now being enslaved to Christ, he became a servant to Paul, Philemon, and all. This is the new dimension of being a servant to the fellow brethren among whom Philemon is no exception. That's why Paul urges Onesimus to leave for Colasse to serve Philemon as a brother in Christ and requests Philemon to receive Onesimus as a dear brother but not as a servant. Philemon as a kind master and Onesimus as an obedient servant in the Christian brotherhood is a landmark of powerful Christian witness in those times where masters and slaves have nothing to do with except the business. We are exhorted to be slaves(Doulos in greek) to Christ which means implicit obedience and this makes it easy for us to develop servant attitude, humbleness, the spirit of reconciling and restoring relations, which are foundational for Christian ministry.

### Conclusion

Onesimus' life story deals with the gospel of the Lord Jesus Christ that transforms us individuals to be brand new people in which we recognize ourselves as Christian brothers and sisters in the Lord as one new identity. Also, the transforming power of the gospel breaks all the social, cultural barriers which helps us to reconcile with each other and with our communities as well. It also makes us slaves of Christ Jesus thereby making it possible to be servants of all. •

**Bibliography:**

1. ESV Study bible

**Suma Sundeep, Staff, Warangal**

# వాట్ ఏ ఫ్రెండ్ వి హావ్ ఇన్ జీసస్



జోసఫ్ స్క్రివర్

1. ప్రీతిగల మన యేసు డెంతో గొప్ప మిత్రుడు
మితిలేని దయచేతహత్తుచు ప్రేమించును
క్రీస్తునొద్ద మన భార మంత నప్పగించినన్
శక్తిగల యేసుచేత మోత లెల్ల వీడును

2. నీతిగల మన యేసు ధృతిగల మిత్రుడు
మృతి బొంది కృపతో విశ్రాంతి కలిగించెను
భీతి నొందు బాపులైన జింతాక్రాంతులైనను
క్రీస్తు యొక్క దీప్తి చేత క్రొత్త గతి జూతురు

3. దయగల మన యేసు ప్రియమైన మిత్రుడు
మాయలోకమందు నిజా శ్రయుడై కాపాడును
భయ దుఃఖ శ్రమ లాది మోయరాని బాధలన్
జయమొప్పు నేర్పి యేసు స్థాయి వృద్ధిచేయును.

4. ధారుణిలో యేసుగాక వేరు గొప్ప మిత్రుడా?
పరలోకమందు యేసే వీరుడౌ రక్షకుడు
నారకుల! గావ వేగ గ్రూర హింస బొందెను
కరుణించి నిచ్చు ప్రతి ప్రార్థన నాలించును

ఐర్లాండ్‌లోని డబ్లిన్ పట్టణమందు తీవ్ర అనారోగ్యంలో బాధ పడుతున్న తన తల్లిని కలవలేని పరిస్థితిలో ఆమెను ధైర్యపరుస్తూ వ్రాసిన ఉత్తరంలోని వాక్యాలే ఈ ప్రసిద్ధి చెందిన కీర్తన. 1857 సంIIలో జోసఫ్ స్క్రివర్ కెనడా నుండి ఈ ఉత్తరం వ్రాసాడు. కొన్నాళ్ళకు తాను అనారోగ్యంతో బాధ పడుతున్నప్పుడు తన మిత్రుడు ఆయన పడక దగ్గర ఉన్న ఒక కాగితంలోని ఈ వాక్యాలను చూసి వాటిని పాట రూపంలో ప్రచురించాడు. ఛార్లెస్ సి. కాన్‌వర్స్ దీనికి స్వరకల్పన చేశాడు.

1819లో ధనిక కుటుంబంలో జన్మించిన జోసఫ్ స్క్రివర్ ట్రినిటీ కాలేజ్, డబ్లిన్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, తన 25వ ఏట కెనడాకు మకాం మార్చాడు. తన వివాహం ముందు రాత్రి తాను చేసుకోబోయే వధువు ప్రమాదవశాత్తు నీట మునిగి మరణించడం తన జీవనశైలిలో పెను మార్పులు తీసుకువచ్చింది. 'కొండ మీద ప్రసంగాన్ని' అక్షరాలా పాటిస్తూ, తనకున్నవి ఉచితంగా ఇచ్చేశాడు. పేదలకు, విధవరాళ్ళకు, అవసరంలో ఉన్నవారికి సహాయం చేసేవాడు. చివరికి తను ధరిస్తూ ఉన్న వస్త్రాలు తీసి ఇవ్వవలసి వచ్చినా కూడా ఎన్నడూ వెనకాడేవాడు కాదు. ఆయన జీవన శైలిని బట్టి ప్రజలు ఆయనను అమితంగా గౌరవించినా, కొందరు అతనిని వెర్రివానిగా భావించేవారు. ప్రమాదవసాత్తు నీట మునిగి మరణించిన జోసెఫ్ స్క్రివర్ జ్ఞాపకార్థం అంటారియా సరస్సు పక్కనున్న ఫోర్ట్ హోప్-పీటర్‌బరో హైవే మీద నిర్మించబడిన శిలాఫలకం మీద ఈ పాట వ్రాయబడింది.

చక్కటి సంగీతంతో, సరళమైన భాషలో ఉన్న ఈ పాట అనేక భాషలలోకి తర్జుమా చేయబడింది. నూతనంగా రక్షింపబడినవారికి మిషనరీలు నేర్పించే తొలి పాటలలో ఇది ఒకటి. 1869లో తొలి సారిగా ప్రచురించబడిన ఈ పాటలోని సత్యాలు గత 150 సంIIగా అసంఖ్యాక ప్రజలకు ఓదార్పును, నెమ్మదిని కలిగిస్తూనే ఉన్నాయి. ●

Taken from '101 Hymn stories' written by Kenneth W.Osreck

# ప్రభూ... నీ స్నేహం



తిరస్కార తిమిరం నిండిన
నిరాశాదారుల వెంట తిరుగుతూ
అమాయకపు బాల్యం నుండి
అయోమయపు ప్రాయంలోకి
అడుగుపెడుతున్న రోజులలో...
గాలిలో మేడలు కడుతూ
ఆకాశానికి నిచ్చెన వేస్తూ
అసంతృప్తితో విసిగిపోతున్న రోజులలో...
చిరుగాలుల కదిలికలకే
ఎగిరిపడే ఎండుటాకులా
ఎండకు కాలిపోతున్న ఒంటరి చెట్టులా
నాలో నేనే కుమిలిపోతున్న రోజులలో
ఒక రోజు...
మిత్రమా! అంటూ
మెల్లని స్వరంతో నన్ను పిలిచావు
నీ అరచేతిలో చెక్కుకున్న
నా పేరును చూపావు
సిలువ సాక్షిగా నిజమైన స్నేహం
రుచిచూపావు
రక్త నిబంధన చేసి
నీ ప్రాణమే ఇచ్చావు
ఎల్లప్పుడూ నా తోడుగా
ఉంటానన్నావు
నాలోని నీ మనసుతో
అందరిని ప్రేమించేలా చేశావు
ఇప్పుడు నా ఆలోచనల మొక్కలనిండా
నీ స్నేహపు మంచుబిందువులే
ఇప్పుడు నా జీవిత బాటలోని అడుగులనిండా
నీ విశ్వాసపు వెలుగులే

- గొంగటి మేరి జాయ్, టీచర్, ఆదోని

# TREASURER'S REPORT

# కోశాధికారి కలం నుండి.....

"మా దేవుడైన యెహోవా ప్రసన్నత మా మీద నుండును గాక మా చేతిపనిని మాకు స్థిరపరచుము మా చేతిపనిని స్థిరపరచుము" (కీర్తనలు 90:17).

ప్రియమైన **యుఇయస్ఐ-టియస్** సభ్యులకు ప్రభు క్రీస్తు నామంలో శుభములు.

దేవుని మహా కృపను బట్టి గడిచిన నాలుగు సంవత్సరాలు యుఇయస్ఐ-టియస్ కోశాధికారిగా బాధ్యతలు నెరవేర్చడానికి, అయోగ్యుడనైన నాకు అవకాశమిచ్చిన దేవాది దేవుని మొదటిగా హృదయమార స్తుతిస్తున్నాను మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

యుఇయస్ఐ-టియస్ కౌన్సిల్-2021లో రిపోర్ట్ చేసిన కొన్ని ముఖ్య విషయాలు మీ ముందుకు తీసుకువస్తున్నాను. మన రాష్ట్ర ఆర్థిక అవసరాలు క్రమంగా తీర్చబడాలంటే తప్పకుండా మనం ఎడతెగక ప్రార్థించాలి. దానితోపాటు

1. సంవత్సరానికి ఒక్కసారైనా లోకల్ అకౌంట్‌ని జీరో చేయడం 2. లోకల్ పరిచర్యకు ఇస్తూనే వీలుంటే రాష్ట్ర ఖజానాకు కూడా అదనంగా పంపించడం 3. విద్యార్థి దశ నుండే పరిచర్యకు ఇవ్వడానికి వారిని పురిగొల్పడం 4. సింగిల్ గ్రాడ్యుయేట్లు/ కుటుంబాలను క్రమం తప్పకుండా పరిచర్య అవసరాలకు ఇచ్చే విధంగా వారికి అవగాహన కల్పించడం ఎంతో అవసరం.

2021 ఆగష్టు 1-2, తేదీలలో జరిగిన యుఇయస్ఐ-టియస్ కౌన్సిల్‌లో సహోదరుడు సురేష్ ఆర్జను నూతన కోశాధికారిగా కౌన్సిల్ సభ్యులు నియమించారు. విద్యార్థి దశ నుండే ఇయు పరిచర్యలో చురుకుగా పనిచేస్తూ ఎంతో మంచి అనుభవం ఉన్న సహోదరుడు సురేష్, ఇవ్వబడిన భాధ్యతను, అందరి సహకారముతో చక్కగా నెరవేర్చాలని హృదయపూర్వకంగా కోరుకుంటూ దేవుని ప్రార్థిస్తున్నాను.

**స్తుతించండి**

1. స్టాఫ్ కు సకాలములో 100% జీతములు ఇవ్వగలిగిన దాన్ని బట్టి
2. రీనా, రూబీలకు భవిష్యత్తులో అవసరానికి సహాయపడు రూ. 5,62,000 ఇచ్చినదాన్ని బట్టి
3. మన స్టాఫ్‌కు హెల్త్ ఇన్సూరెన్స్ మొదటి దశ రెన్యూవల్ రూ. 74,000 తో చేసినందుకు

**ప్రార్థించండి**

1. ప్రతి నెల బడ్జెట్ రూ. 8.7 లక్షల కొరకు (13% పెరిగింది)
2. స్టడీ సెంటర్ మిగిలిన పనులు పూర్తి చేయడానికి
3. మన స్టాఫ్‌కు హెల్త్ ఇన్సూరెన్సు రెండవ దశ రెన్యూవల్‌కు అవసరమైన రూ. 45,000 కొరకు
4. 100 కె.వి.ఎ ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్ పనులు సకాలంలో పూర్తవులాగున

**ప్రశ్న:** నూతన బడ్జెట్‌కు తగిన విధంగా మా ఇజియఫ్ నుంచి కాంట్రిబ్యూషన్ ఎంత పెంచాలి?

**జవాబు:** 2021-22 సంవత్సరానికి బడ్జెట్ రూ. 8,70,000 అని 2021 కౌన్సిల్‌లో నిర్ణయించడమైంది. ఇది గత బడ్జెట్‌తో పోలిస్తే 13% ఎక్కువ కనుక ప్రతి ఇజియఫ్ ప్రార్థనా పూర్వకంగా తగినంత పెంచ వలసినదిగా మనవి.

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు
డి.అనీల్ కుమార్

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 8.7 Lacs. | | | |
|---|---|---|---|
| Jul-21 | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| General Contribution | 5,51,509.00 | Field Staff Salaries | 4,98,678.28 |
| Staff Support | 97,200.00 | Office Staff Salaries | 1,19,839.44 |
| Current month deficit (A) | 31,785.86 | Repairs & Maintenance | 17,977.14 |
| | | UESI | 25,000.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| **Total** | **6,80,494.86** | **Total** | **6,80,494.86** |
| | | | - |
| Previous months deficit (B) | 1,04,702.00 | | |
| Overall Deficit (A+B) | 1,36,487.86 | | |
| **OTHER FUNDS** | | | |
| **INCOME** | **Rs.** | **EXPENDITURE** | **Rs.** |
| Reena & Ruby (Constituency) | 5,62,500.00 | Reena & Ruby (Constituency) | 5,62,500.00 |
| Reena & Ruby (SWF) | 1,00,000.00 | Reena & Ruby (SWF) | 1,00,000.00 |
| UESI (Support from EGF's) | 2,07,950.00 | UESI | 2,07,950.00 |

# ఆగష్టు '21 పజిల్ - ఎఫెసీయులకు (4-6 అధ్యాయాలు)

**అడ్డం**

1. సమస్తమును నింపుటకు దేనికంటే పైకి క్రీస్తు ఆరోహణమాయెను?
7. దొంగిలువాడు దొంగతనం చేయకుండా ఏమి చేయాలి?
8. ఈ బంధం చేత ఐక్యమును కాపాడుకోవాలి
10. అపవాది తంత్రములను ఎదిరించు శక్తిమంతులగునట్లు దేవుడు మనకు ఇచ్చేది
12. ఆకాశమండలమందున్న ఈ సమూహములతో మనం పోరాడాలి
13. ఎప్పటి వరకు పరిశుద్ధాత్మ యందు ముద్రించబడియున్నాం?
16. తండ్రిని, తల్లిని సన్మానిస్తే కలుగు ఫలమేమిటి?
17. సర్వాంగ కవచంలో మొదటిది
18. సత్కార్యం చేస్తే ప్రభువు వలన పొందునది ఏమిటి?
19. పౌలు తన క్షేమసమాచారం తెలుసుకొనుటకు ఎవరిని పంపారు?



**నిలువు**

1. దీని అర్థం: ఆయన భూమి క్రింది భాగములకు దిగెనని
2. అన్యజనులు జరిగించు అపవిత్రత దేనితో? (కింద నుండి)
3. వెలుగు ఫలంలో మొదటిది (కింద నుండి)
4. క్రీస్తునందు భయంతో ఒకనికొకడు ఏం చేయాలి?
5. బూతులు, పోకిరి, సరసోక్తులకు బదులు పరిశుద్ధులు ఉచ్చరింపవలసినవి
6. సర్వాంగ కవచంలో రక్షణను దీనితో పోల్చారు
9. పిలువబడిన పిలుపునకు తగినట్లు నడుచుకోవడంలో దీర్ఘశాంతముతో కూడిన లక్షణాల్లో మొదటిది
11. సర్వాంగ కవచంలో దేవుని వాక్యమును దేనితో పోల్చారు?
14. దేవుని పోలికగా నడుచుకొనవలెనంటే మనం ధరించుకొనవలసినది ఏమిటి?
15. ఇష్టపూర్వకమైన సేవ చేస్తే ఎవరికి చేసినట్లు?

– వినోద నాగిరెడ్డి, ఫ్యాకల్టీ ఇన్ హిస్టరీ,
తారా ప్రభుత్వ కళాశాల (ఎ), సంగారెడ్డి

# జూలై '21 పజిల్ - ఎఫెసీయులకు (1-3 అధ్యాయాలు)

| | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 ఆ | త్మ | మూ | లం | గా | | | | 2 కృ | పా | మ | హ | ద్వై | శ్వ | ర్య | 3 ము |
| త్మ | | | | | | | | పా | | | | | | | ద్రిం |
| 4 సం | చ | క | రు | వు | | | | వ | | | | | | | చ |
| బం | | | | | | | | 5 ర | క్ష | ణ | | | | | బ |
| ధ | | | 6 దే | వ | ద | ర్శ | న | ము | | | | | | | డ |
| మై | | | | | | | | | | | | | | | తా |
| న | | | | | | | | 7 స్వా | | 8 ప | రి | శు | ద్ధ | ల | ము |
| | | | | | | | | స్థ్య | | | | | | | |
| | | 10 ని | వా | 11 స | స్థ | ల | 12 ము | గా | | 9 ప్ర | త్య | క్ష | త | గ | ల |
| | | | | త్ | | | ఖ్య | | | | | | | | |
| | | | | క్రి | | | మై | | | | | | | 13 శ | |
| | | | | య | | | 14 న | చ | మో | 15 వి | | | | రీ | |
| 16 అ | న్య | జ | ను | లు | | | మూ | | | శ్వా | | | | ర | |
| | | | | | | | ల | | | 17 స | త్య | వా | క్య | ము | |
| | | | | | | | రా | | | ము | | | | | |
| | | | | | | | యి | | | | | | | | |

**విజేతలు**

1. యం. ప్రియాంక, కొండమల్లేపల్లి 2. వై. సంతోష ఇమ్మాన్యుయేల్, సంగారెడ్డి

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust,
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.